


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 98 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) పచురణ : తాడేపల్లిగూడెం బుధవారం 18 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 98 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM WED 18 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## గత ప్రభుత్వం తెచ్చిన ఆ జీవో పిల్లలను

# స్కూళ్లకు దూరం చేసింది

- వైసీపీ ప్రభుత్వం తెచ్చిన జీవో 117తో ప్రభుత్వ స్కూళ్లకు దూరమయ్యారన్న మంత్రి
- వన్ క్లాస్ - వన్ టీచర్ పాఠశాలలను 33 శాతానికి పెంచామన్న నారా లోకేశ్
- రూ.1000 కోట్లతో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తామని వెల్లడి
- శాసనసభలో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్




పెన్ పవర్ డెస్క్:గత ప్రభుత్వం 2019–24 సమయంలో జీవో 117 తీసుకురావడంతో పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, ఈ క్రమంలో ఎన్నికల సమయంలో తాము ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ప్రజాప్రభుత్వం వచ్చాక ఆ జీవోను రద్దు చేశామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిస్తూ, గత ప్రభుత్వం నాడు–నేడు కార్యక్రమం చేపట్టిన తర్వాత కూడా 233 పాఠశాలలు మూసివేసే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.అంతేకాకుండా పాఠశాల విద్యాభివృద్ధిలో వన్ క్లాస్ - వన్ టీచర్ విధానం చాలా కీలకమైందని, గతంలో 3 శాతం పాఠశాలల్లో మాత్రమే వన్ క్లాస్ - వన్ టీచర్ ఉంటే, ఇప్పుడు 33 శాతానికి పెంచామని అన్నారు. దీనిద్వారా పిల్లలకు మెరుగైన విద్య అందడంతో పరీక్షల్లో మెరుగైన ఫలితాలు వస్తాయని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రధానంగా 5 అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని అన్నారు.ప్రధానంగా లీక్ ప్రూఫ్ బిల్డింగ్, పెయింట్స్, బెంచీలు, టాయ్ లెట్స్, తాగునీరు అందించాలని నిర్ణయించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలకు రేటింగ్ ఇచ్చామని, ఏపీలో 5 స్టార్ రేటింగ్ ఉన్నవి లేవని వెల్లడించారు. 40 శాతం 1, 2లో స్టార్‌లో ఉన్నాయని, అన్ని ప్రభుత్వ పాఠశాలలకు 3, 4 స్టార్ రేటింగ్ కు తేవాలన్నదే ప్రజాప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. పెండింగ్ వర్క్స్ పూర్తిచేయాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. ఎక్కడ తరగతి గదుల అవసరం ఉందో అక్కడ యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలని నిర్ణయించామని అన్నారు.ఎస్ఎంసీ ఎకౌంట్ లో రూ.200 కోట్ల నిధులు ఉన్నాయని, బడ్జెట్ లో రూ.800 కోట్లు అదనంగా కేటాయించారని అన్నారు. ఈ రెండు కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక మౌలిక సదుపాయాలకు రూ.వెయ్యి కోట్లు ఖర్చుచేసే అవకాశం ఉందని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఒక పద్ధతి ప్రకారం 5 స్టార్ రేటింగ్ తెచ్చే బాధ్యత ప్రజాప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. 2014–19 నడుమ చేసిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపునకు చర్యలు

- మిగతా 2లో



ప్రపంచ తొలి ట్రిలియనీర్‌గా

## ఎలాన్ మస్క్!

- రికార్డుకు చేరువైన అపర కుబేరుడు
- స్పేస్ ఎక్స్ అధినేత ప్రస్తుత ఆస్తులు 850 బిలియన్ డాలర్లు
- 'స్పేస్ ఎక్స్ - ఎక్స్ ఏఐ' డీల్ కుదిరితే భారీగా పెరగనున్న మస్క్ సంపద

- మిగతా 2లో



## ఐఏఎస్ శ్రీలక్ష్మికి భారీ షాక్ ఇచ్చిన సుప్రీం

- ఓఎంసీ కేసులో విచారణకు గ్రీన్ సిగ్నల్!
- డిశ్చార్జ్ పిటిషన్‌ను తోసిపుచ్చిన కోర్టు
- పొరపాటును సవరిస్తున్నామంటూ కోర్టు వ్యాఖ్య

- మిగతా 2లో



## వైసీపీ నేతల్లారా... సిగ్గుపడండి!

### మండలిలో అచ్చెన్నాయుడు ఫైర్

- లడ్డూ కల్తీని నాటి టీటీడీ చైర్మనే ఒప్పుకున్నారన్న అచ్చెన్న
- వైసీపీ నేతలు సిగ్గులేకుండా ఎదురుదాడి చేస్తున్నారని విమర్శ
- హెరిటేజ్‌పై ఆరోపణలకు దమ్ముంటే సభలో ఆధారాలు చూపాలని సవాల్
- జగన్ డిక్లరేషన్ ఇవ్వకపోవడాన్ని ప్రశ్నించిన మంత్రి
- తప్పు చేసిన వారు శిక్ష అనుభవిస్తారని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో వైసీపీ నేతలపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ.. లడ్డూలో కల్తీ జరిగిందని నాటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డే స్వయంగా ఒప్పుకున్నాక కూడా, వైసీపీ నేతలు సిగ్గులేకుండా ఎదురుదాడి చేయడం దుర్మార్గమని మండిపడ్డారు."తప్పు ఒప్పుకున్నాక కూడా బుకాయిస్తారా? వైసీపీ నేతల్లారా సిగ్గుపడండి" అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. కోట్ల మంది హిందువుల మనోభావాలను దెబ్బతీసి, పవిత్ర ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వైసీపీకి ధర్మం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. ఈ సందర్భంగా

- మిగతా 2లో

## విశాఖలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



- విశాఖపట్నం చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము
- అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026లో ముఖ్య అతిథిగా హాజరు
- నగరంలో కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు
- మిలన్ పరేడ్‌తో పాటు పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న రాష్ట్రపతి

పెన్ పవర్ డెస్క్:భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నేటి సాయంత్రం విశాఖపట్నం చేరుకున్నారు. నగరంలోని ఐఎన్ఎస్ డేగా నౌకాదళ విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆమెకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి డోలా బాల

- మిగతా 2లో



## మండలిలో రభస చేయించి జగన్ ఇంట్లో నవ్వుకుంటున్నారు

### జనసేన ఎమ్మెల్యేల విమర్శలు

- బడ్జెట్‌పై చర్చను పక్కదారి పట్టించేందుకే మండలిలో వైసీపీ రభస అంటూ ఫైర్
- చైర్మన్ పోడియం ఎక్కిన వైసీపీ ఎమ్మెల్సీల తీరును తీవ్రంగా ఖండించిన జనసేన
- ప్రజా సమస్యలపై చర్చించే ఉద్దేశం వైసీపీకి లేదని విమర్శలు

పెన్ పవర్ డెస్క్:రాష్ట్ర బడ్జెట్‌పై చర్చ జరగకుండా ఉండేందుకే వైసీపీ శాసనమం డలిలో ఉద్దేశపూర్వకంగా గందరగోళం సృష్టిస్తోందని జనసేన ఎమ్మెల్యేలు తీవ్రంగా ఆరోపించారు.

- మిగతా 2లో

## చదువుతో పాటు ఇవి కూడా ఉండాలి...

### ఈ మేరకు చంద్రబాబు, లోకేశ్ లను కోరుతున్నాను

- ప్రైవేట్ విద్యార్థుల కోసం 'కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్' ప్రతిపాదన
- ప్రభుత్వ పాఠశాలల మైదానాలను రుసుముతో వాడుకునే అవకాశం
- విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించి, శారీరక ఆరోగ్యాన్ని పెంచడమే లక్ష్యం
- ఫిట్‌నెస్‌లో మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఆదర్శమన్న నాగబాబు
- చదువుతో పాటు ఆటలు, యోగా తప్పనిసరి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



పెన్ పవర్ డెస్క్:విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని తగ్గించి, వారిని శారీరకంగా దృఢంగా తీర్చిదిద్దేందుకు విద్యా వ్యవస్థలో కీలక మార్పులు తీసుకురావాలని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కోన నాగబాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఆయన మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థుల కోసం 'కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్ (సీజీపీఎస్)' అనే వినూత్న విధానాన్ని ప్రవేశపెట్టాలని

- మిగతా 2లో



## హైదరాబాదులో అక్రమంగా నివసిస్తున్న 23 మంది విదేశీయుల అరెస్ట్

- హైదరాబాద్ టోలిచౌకిలో పోలీసుల భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్
- వీసా గడువు ముగిసి అక్రమంగా నివసిస్తున్న 23 మంది విదేశీయుల అరెస్ట్
- 250 మంది పోలీసులతో పారామౌంట్ కాలనీ, ఐఏఎస్ కాలనీలో సోదాలు
- పత్రాలు లేని 30 బైక్‌లు, అక్రమ మద్యం, గ్యాస్ సిలిండర్లు స్వాధీనం
- నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించిన పోలీసులు

- మిగతా 2లో

## 'ఐబొమ్మ' రవికి బెయిల్ మంజూరు... కోర్టు షరతులు ఇవే!




- ఐబొమ్మ పైరసీ కేసులో ప్రధాన నిందితుడు రవికి బెయిల్
- షరతులతో కూడిన బెయిల్‌ను మంజూరు చేసిన నాంపల్లి కోర్టు
- పాస్‌పోర్ట్ స్వాధీనం చేయాలని, దేశం విడవొద్దని ఆదేశం
- ఇంటర్నెట్ వినియోగించాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరి
- గతంలో రవి బెయిల్ పిటిషన్లను తిరస్కరించిన కోర్టులు

- 2లో



## బంగ్లాదేశ్‌కు 35 ఏళ్ల తర్వాత పురుష ప్రధాని... ప్రమాణస్వీకారం చేసిన తారిక్ రెహమాన్

- బంగ్లాదేశ్ 11వ ప్రధానిగా తారిక్ రెహమాన్ ప్రమాణ స్వీకారం
- రాజ్యాంగ సంస్కరణల మండలి ప్రమాణంపై బీఎన్‌పీ ఎంపీల నిరాకరణ
- ఎంపీలతో తొలిసారిగా ప్రమాణం చేయించిన ప్రధాన ఎన్నికల కమిషనర్
- నూతన ప్రభుత్వం ముందు ఇస్లామిక్ తీవ్రవాదాన్ని అరికట్టే సవాలు

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# ప్రపంచ భద్రతపై ‘అణు’మేఘాలు!

అమెరికా -రష్యా దేశాల మధ్య అణ్వాయుధాల నియంత్రణకు మిగిలి ఉన్న ఏకైక రక్షణ కవచం ‘న్యూ స్టార్ట్’ ఒప్పందం ముగిసింది. 2026 ఫిబ్రవరి 5తో దీని గడువు తీరిపోగా.. రెండు దేశాలూ మంకుపట్టు వీడకపోవడంతో.. కొత్త ఒప్పందం కుదరలేదు. దీంతో ప్రపంచ భద్రతను ప్రమాదంలోకి నెట్టింది. యావత్ భూమండలాన్ని నాలుగైదుసార్లు బూడిద చేయగల స్థాయి అణ్వాయుధాలు ఇప్పటికే ఈ రెండు దేశాల దగ్గర గుట్టలుగా పడి ఉన్నాయి. సాధ్యమైనంత త్వరగా కొత్త ఒప్పందం కుదరకపోతే.. ఈ రెండు దేశాల మధ్య మళ్లీ ‘న్యూక్లియర్’ రేస్ ప్రారంభమయ్యే ప్రమాదం పొంచిఉంది. అదే జరిగితే మానవాళి మనుగడకే పెను ముప్పు వాటిల్లడం ఖాయంగా కనిపిస్తోంది. మాన్‌హట్టన్ ప్రాజెక్టు పేరుతో 1942లో అణుబాంబుల తయారీని ప్రారంభించిన అమెరికా.. 1945 జులైలో మొట్టమొదటి అణు పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. అమెరికాను చూసి సోవియట్ యూనియన్ 1943లో తన అణుబాంబుల తయారీ ప్రాజెక్టును మొదలుపెట్టి 1949లో తొలి అణు పరీక్షను విజయవంతంగా నిర్వహించింది. అప్పటి నుంచి అగ్రరాజ్యాలుగా ఉన్న ఆ రెండు దేశాల మధ్య న్యూక్లియర్ రేస్ ప్రారంభమైంది. మధ్యలో కొన్ని ఒప్పందాలవల్ల వాటిని నియంత్రించగలిగినా.. ఇప్పటికీ ఆ రెండు దేశాల దగ్గర అణ్వాయుధాలు గుట్టలుగా పడి ఉన్నాయి. అంతర్జాతీయ రక్షణ సంస్థల అంచనాల ప్రకారం ప్రస్తుతం అమెరికా వద్ద 5,044 న్యూక్లియర్ వెపన్స్ ఉండగా.. అదే రష్యా వద్ద 5,580 అణు బాంబులు ఉన్నాయి. అణ్వాయుధాలతో ప్రపంచానికి తీవ్ర ప్రమాదమని గుర్తించిన ఈ అగ్రరాజ్యాల గత పాలకులు వీటి నియంత్రణ కోసం కొన్ని ఒప్పందాలు చేసుకొని పాటించారు. 1970 దశకంలో కుదుర్చుకున్న కుదిరిన ‘సాల్ట్- 1’, ‘సాల్ట్- 2’ ఒప్పందాల వల్ల అణ్వాయుధాల తయారీ పరుగుకు కొంత మేరకు బ్రేకులుపడ్డాయి. 1987లో కుదిరిన ‘ఐఎన్ఎఫ్’ ఒప్పందం ద్వారా మధ్యశ్రేణి దూరం వెళ్లే క్షిపణులను పూర్తిగా నిషేధించారు. అయితే 2019లో అమెరికా దీని నుంచి వైదొలగింది. సోవియట్ యూనియన్ విడిపోతున్న సమయంలో 1991లో కుదిరిన ‘స్టార్ట్-1’ ఒప్పందం చరిత్రలోనే అతిపెద్ద నిరాయుధీకరణకు దారితీసింది. అప్పుడు చాలా వరకు అణువార్ హెడ్లను నిర్వీర్యం చేశారు.

‘స్టార్ట్-2’ ఒప్పందం ద్వారా మల్టిపుల్ వార్ హెడ్లను నిషేధించే ప్రయత్నం జరిగింది. 2002 వచ్చిన ‘సార్ట్’ లో వచ్చిన వ్యూహాత్మక ఆయుధాల తగ్గింపు ఒప్పందం రెండు దేశాల మధ్య ఆయుధాలను గణనీయంగా తగ్గించింది. చివరగా 2010లో కుదిరిన ‘న్యూ స్టార్ట్’ ఒప్పందం ద్వారా రెండు దేశాలు మోహరించే అణ్వాయుధాల సంఖ్యను 1,550 కే పరిమితం చేసింది. ఇప్పుడు ఈ గడువు తీరిపోవడంతో పాత కథ మళ్లీ మొదటికొచ్చింది. అమెరికా -రష్యా దేశాల మధ్య కొత్త ఒప్పందం కుదరడానికి అనేక అడ్డంకులు ఏర్పడుతున్నాయి. నిజానికి న్యూ స్టార్ట్ ఒప్పందం గడువు ముగిసే సమయానికి.. ఎలాంటి షరతులు లేకుండా దీన్ని కనీసం ఒక ఏడాది పాటైనా స్వచ్ఛందంగా పొడిగించాలని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఒక ప్రతిపాదన తెచ్చారు. కానీ అమెరికా దానికి ససేమిరా అన్నది. అయితే ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం మొదలుపెట్టిన తర్వాత అమెరికా -రష్యా సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అమెరికా తమను వ్యూహాత్మకంగా ఓడించాలని చూస్తున్నదని, అణు స్థావరాల తనిఖీలను రష్యా నిలిపి వేసింది. అమెరికా అధికారులు తమ భూభాగంలోకి అడుగుపెట్టడానికి వీల్లేదని చెప్పింది. దీంతో తనిఖీలకు అనుమతించకుండా.. కేవలం కాగితాలమీద ఒక ఏడాది ఒప్పందం పొడిగిస్తామంటే పారదర్శకత ఉండదని అమెరికా వాదించింది. మరోవైపు కొత్త మెరుగైనా ఒప్పందం కావాలని, చైనాను చేర్చాలని ట్రంప్ ప్రభుత్వం డిమాండ్ చేసింది. కేవలం రష్యా, అమెరికా మాత్రమే ఒప్పందం చేసుకుంటే లాభం లేదని, ఇప్పుడు చైనా కూడా విపరీతంగా అణుబాంబులను తయారు చేస్తున్నదని, కాబట్టి చైనాను కూడా ఈ ఒప్పందంలో కలపాలని అమెరికా పట్టుబడుతున్నది. చైనా దీనికి ఒప్పుకోవడం లేదు. దీంతో చర్చలు ఆగిపోయినట్టు తెలుస్తున్నది.

గత ఒప్పందాల వల్ల ఒక దేశం మరో దేశానికి సంబంధించి అణు స్థావరాలను 18 సార్లు తనిఖీ చేసే అవకాశముండేది. కొత్త ఒప్పందం కుదరకపోవడంతో ఆ అవకాశం లేదు. దీంతో పారదర్శకత లోపించి.. ఒకరిపై ఒకరు అనుమానంతో రెండు దేశాలూ అధిక సంఖ్యలో అణ్వాయుధాలు తయారు చేసే ప్రమాదమున్నది. పరిమితులు లేకపోవడంతో పాతవాటినీ ఆధునీకరించడంతోపాటు కొత్త వాటిని కూడా తయారు చేసుకునే వీలుంది. దీనికి తోడు ఇప్పుడు ఎఐ టెక్నాలజీ కూడా వచ్చింది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను న్యూక్లియర్ వెపన్స్‌కు వాడితే.. ఏ చిన్న టెక్నికల్ పొరపాటు జరిగినా.. మనుషులతో సంబంధం లేకుండానే.. బాంబులు వాటంతట అవే ప్రయోగించబడే ముప్పు సైతం పొంచి ఉన్నది. ఈ ఆయుధాల రేసుకోసం వినియోగించే అధిక వ్యయం వల్ల ప్రజాసంక్షేమం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను సైతం పక్కనపెట్టే ప్రమాదమున్నది. రెండు దేశాల మధ్య పంతాలు చూస్తుంటే.. ఇప్పటికిప్పుడు కొత్త ఒప్పందం కుదిరే పరిస్థితులు కనిపించడం లేదు. కానీ పరిష్కార మార్గాలు పూర్తిగా మూసుకుపోలేదు. ముందుగా అమెరికా -రష్యా కనీస స్థాయి చర్చలను పునరుద్ధరించడం అవసరం. డేటా మార్పిడి, పరిమిత తనిఖీలు, కొత్త సాంకేతిక ఆయుధాలపై ప్రత్యేక చర్చా వేదికలు ఏర్పాటు చేసుకోవాలి. ఐక్యరాజ్యసమితి వంటి వేదికలను మరింత సక్రియంగా ఉపయోగించాలి. భద్రత కోసం రాజకీయ వైషమ్యాలను పక్కనపెట్టి.. దౌత్యమార్గాలను ఎంచుకోవాలి. భారత్, చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ లాంటి దేశాలను సైతం కలుపుకొని పోయి.. అందరూ కలిసి ఒకే వేదికపై మాట్లాడుకోవాలి. ఎందుకంటే అణుయుద్ధం వస్తే గెలిచే దేశం అంటూ ఏదీ ఉండదు. మిగిలేది బూడిద మాత్రమే అనే విషయాన్ని అగ్రరాజ్యాల పాలకులు గుర్తించాలి.

## వైసీపీ నేతల్లారా... సిగ్గుపడండి!

- మొదటి పేజి తరువాయి

గతంలో జగన్ తిరుమల పర్యటనను మంత్రి గుర్తుచేశారు. హిందూ సంప్రదాయాల ప్రకారం డిక్లరేషన్ ఇవ్వడానికి జగన్ ఎందుకు భయపడ్డారని ప్రశ్నించారు. అంతేకాకుండా, హెరిటేజ్ సంస్థపై అడ్డగోలు ఆరోపణలు చేయడం మానుకోవాలని, దమ్ముంటే కనీసం ఒక్క ఆధారమైనా చూపాలని వైసీపీకి సవాల్ విసిరారు. వ్యవస్థలను భ్రష్టు పట్టించి, హిందూ ధర్మంపై దాడులకు పాల్పడిన ఎవరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని అచ్చెన్నాయుడు హెచ్చరించారు. సత్యం గెలిచి తీరుతుందని, తప్పు చేసిన వారు తప్పకుండా శిక్ష అనుభవిస్తారని ఆయన స్పష్టం చేశారు.

## ఐఏఎస్ శ్రీలక్ష్మికి భారీ షాక్ ఇచ్చిన సుప్రీం

ఓబుళాపురం మైనింగ్ కంపెనీ(ఓఎంసీ) అక్రమ మైనింగ్ కేసులో సీనియర్ ఐఏఎస్ అధికారిణి శ్రీలక్ష్మికి దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసు నుంచి తనను విముక్తి చేయాలని ఆమె దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. గతంలో తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ, విచారణను ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేసింది.

**సీబీఐ కీలక వాదనలు**

ఈ కేసులో శ్రీలక్ష్మి పాత్రపై సీబీఐ కోర్టులో బలమైన వాదనలు వినిపించింది. మైనింగ్ నిబంధనల్లోని ‘క్యాప్టివ్ మైనింగ్’ అనే పదాన్ని ఉద్దేశపూర్వకంగా తొలగించి, అక్రమాలకు దారులు తెరిచారని సీబీఐ ఆరోపించింది. ఈ అక్రమ వ్యవహారంలో శ్రీలక్ష్మి కీలక పాత్ర పోషించారని, ఆ సమయంలోనే ఆమె మరిది భారీగా అక్రమాస్తులు కూడబెట్టుకున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లింది.

**పొరపాటును సవరిస్తున్నాం..**

ఈ కేసును విచారించిన జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్ నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. “గతంలో ఈ కేసును వేరే కేసుగా భావించి పొరపాటున స్టే ఇచ్చాము. ఇప్పుడు ఆ పొరపాటును సవరిస్తున్నాము. నిందితులు ఆ స్టేను ఇప్పటివరకు ఎంజాయ్ చేశారు” అని ధర్మాసనం పేర్కొంది. దీంతో, శ్రీలక్ష్మి ఇప్పుడు తప్పనిసరిగా కోర్టు విచారణను ఎదుర్కోవాల్సి ఉంటుందని న్యాయ వర్గాలు చెబుతున్నాయి.

# మండలిలో రభస చేయించి జగన్ ఇంట్లో నవ్వుకుంటున్నారు

- మొదటి పేజి తరువాయి

తమ పార్టీ ఎమ్మెల్సీలతో మండలిలో రభస చేయించి, చైర్మన్ పోడియం ఎక్కించి మరీ సభా కార్యక్రమాలకు అంతరాయం కలిగిస్తూ వైసీపీ అధినేత జగన్ ఇంట్లో కూర్చొని నవ్వుకుంటూ వికృతానందం పొందుతున్నారని వారు విమర్శించారు. మంగళవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ.. “అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని, అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపించేలా రాష్ట్ర బడ్జెట్ ఉంది. పోలవరం, అమరావతి వంటి ప్రాజెక్టులకు, బీసీ వర్గాలకు రూ. 50 వేల కోట్లకు పైగా కేటాయింపులు చేయడం చారిత్రాత్మకం. ఇంతటి కీలకమైన బడ్జెట్‌పై చర్చించే ఓపిక, ధైర్యం లేక వైసీపీ తన సంఖ్యా బలంతో మండలిలో గొడవకు దిగింది. జగన్‌కు గొడవ, గోల లేకపోతే నిద్ర పట్టదు. అందుకే విలువైన సభా సమయాన్ని వృథా చేస్తున్నారు” అని మండిపడ్డారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ.. “అసెంబ్లీకి రాని వారు, మండలిలో సమయం ఉన్నా చర్చించకుండా పక్కదారి పట్టిస్తున్నారు. వారికి ప్రజా సమస్యలు పట్టవు, కేవలం రభస చేయడమే కావాలి. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సమగ్ర బడ్జెట్ రూపొందిస్తే, దానిపై మాట్లాడలేక సభలో రచ్చ చేస్తున్నారు. చైర్మన్ పోడియం ఎక్కిన వైసీపీ సభ్యుల అప్రజాస్వామిక తీరును జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది” అని స్పష్టం చేశారు.

## గత ప్రభుత్వం తెచ్చిన ఆ జీవో పిల్లలను

# స్కూళ్లకు దూరం చేసింది

- మొదటి పేజి తరువాయి

చేపడతామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. అంతకుముందు ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, గత ప్రభుత్వం పాఠశాలల విషయంలో అస్తవ్యస్థ విధానాలు అవలంభించిందని అన్నారు. నాడు- నేడు పేరుతో పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడిందని ఆరోపించారు. వాటి కారణంగా నేటికి కూడా అనేక చోట్ల అసంపూర్తి నిర్మాణాలు, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తికాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఆధ్వర్యంలలో నూతన విద్యావిధానానికి శ్రీకారం చుట్టి, పెద్దఎత్తున ఉపాధ్యాయ పోస్టుల నియామకం చేపట్టినట్లు తెలిపారు. మనబడి - మన భవిష్యత్ పేరిట పాఠశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతూ విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నారని అన్నారు. ఫలితంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య భారీగా పెరుగుతోందని అన్నారు. అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలు, తరగతి గదులను సత్వరం పూర్తిచేయాల్సిందిగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుతున్నారని అన్నారు. 2019 ఎన్నికలకు ముందు తిత్లీ తుపానులో ఎన్నో పాఠశాలలు దెబ్బతిన్నాయని గుర్తు చేశారు. నాటి చంద్రబాబు ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేసినప్పటికీ, టీడీపీ సానుభూతిపరులు పనులు చేశారనే కారణంతో వైసీపీ ప్రభుత్వం వాటి బిల్లులు చెల్లించలేదని అన్నారు. గత ఐదేళ్లలో నాడు-నేడు అక్రమాలపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అసంపూర్తిగా నిలచిపోయిన భవనాలు పూర్తి చేయాలని గౌతు శిరీష విజ్ఞప్తి చేశారు.

## విశాఖలో రాష్ట్రపతి ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

- మొదటి పేజి తరువాయి

వీరాంజనేయస్వామి సాదరంగా స్వాగతం పలికారు. ఎంపీ శ్రీభరత్, మేయర్ పీలా శ్రీనివాస్, ఉన్నతాధికారులు కూడా రాష్ట్రపతిని ఆహ్వానించిన వారిలో ఉన్నారు. మంగళవారం (ఫిబ్రవరి 18) విశాఖ తీరంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక ‘అంతర్జాతీయ యుద్ధనౌకల సమీక్ష-2026’కు రాష్ట్రపతి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. భారత సాయుధ దళాల సుప్రీం కమాండర్‌గా ఆమె ఈ సమీక్షను పర్యవేక్షిస్తారు. ఈ కార్యక్రమంలో భారత నౌకాదళంతో పాటు పలు విదేశీ యుద్ధనౌకలు కూడా పాల్గొంటాయి. ఈ పర్యటనలో భాగంగా, ఫిబ్రవరి 19న జరిగే ‘మిలన్ అంతర్జాతీయ సిటీ పరేడ్’, 20న నిర్వహించే ‘కాన్‌క్లేవ్ ఆఫ్ చీఫ్స్’ కార్యక్రమాల్లో కూడా రాష్ట్రపతి పాల్గొంటారు. ఆమె పర్యటన నేపథ్యంలో విశాఖ నగరంలో పోలీసులు, నౌకాదళ అధికారులు పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఈ అంతర్జాతీయ ఈవెంట్, భారత నౌకాదళ శక్తిసామర్థ్యాలను ప్రదర్శించడంతో పాటు, మిత్రదేశాలతో సంబంధాలను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

# ప్రపంచ తొలి ట్రిలియనీర్‌గా ఎలాన్ మస్క్!

టెక్ దిగ్గజం, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సరికొత్త చరిత్ర సృష్టించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రపంచంలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా ఉన్న ఆయన, అతి త్వరలోనే ‘తొలి ట్రిలియనీర్’ హోదాను దక్కించుకోనున్నారని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది ముగిసేలోపే మస్క్ ఈ మైలురాయిని చేరుకునే అవకాశం ఉంది.

**సంపదలో అగ్రస్థానం..**

ప్రస్తుతం మస్క్ నికర ఆస్తుల విలువ 850 బిలియన్ డాలర్లకు చేరింది. ఫిబ్రవరి నాటికి 800 బిలియన్ డాలర్ల మార్కును దాటిన తొలి వ్యక్తిగా ఆయన రికార్డు సృష్టించారు. మస్క్ సంపద ఏ స్థాయిలో ఉందంటే.. ప్రపంచంలోని మరో ముగ్గురు అగ్రశ్రేణి కుబేరుల మొత్తం సంపద కంటే ఇది ఎక్కువ. లారీ పేజ్ (గూగుల్): 251 బిలియన్ డాలర్లు, సెర్గీ బ్రిన్ (గూగుల్): 231 బిలియన్ డాలర్లు, మార్క్ జుకర్‌బర్గ్ (మెటా): 219 బిలియన్ డాలర్లు.. ఈ ముగ్గురి మొత్తం సంపద 701 బిలియన్ డాలర్లు కాగా మస్క్ ఒక్కరి సంపదే 850 బిలియన్ డాలర్లు కావడం విశేషం.

**ట్రిలియన్ మార్కుకు చేర్చే ‘స్పేస్ ఎక్స్ -- ఎక్స్ ఏఐ’ డీల్**

మస్క్ సంపద ఇంత వేగంగా పెరగడానికి ఇటీవల జరిగిన ఒక భారీ ఒప్పందమే ప్రధాన కారణం. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ ఎక్స్ ఏఐని స్పేస్ ఎక్స్ 1.25 ట్రిలియన్ డాలర్లతో కొనుగోలు చేసింది. విలీనమైన ఈ కొత్త సంస్థలో మస్క్‌కు 43 శాతం వాటా ఉంది. దీని విలువ సుమారు 530 బిలియన్ డాలర్లు కావడం గమనార్హం.

**మస్క్ ఆస్తుల విభజన**

స్పేస్ ఎక్స్/ ఎక్స్ ఏఐ వాటా: 530 బిలియన్ డాలర్లు

టెస్లా వాటా(12%): 178 బిలియన్ డాలర్లు

**త్వరలో 1.5 ట్రిలియన్ డాలర్లకు..**

ఈ ఏడాది మస్క్ ట్రిలియనీర్‌గా మారే అవకాశం 75 శాతం ఉందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. దీనికి అదనంగా త్వరలోనే స్పేస్ ఎక్స్ సంస్థ ఐపీఓ ద్వారా సుమారు 25 బిలియన్ డాలర్లను సమీకరించాలని భావిస్తోంది. ఈ ప్రక్రియ విజయవంతమైతే, మస్క్ నికర విలువ ఏకంగా 1.5 ట్రిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉంది.

## బంగ్లాదేశ్‌కు 35 ఏళ్ల తర్వాత పురుష ప్రధాని... ప్రమాణస్వీకారం చేసిన తారిక్ రెహమాన్

బంగ్లాదేశ్‌లో కొత్త రాజకీయ అధ్యాయం మొదలైంది. దేశ 11వ ప్రధానమంత్రిగా బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఛైర్మన్ తారిక్ రెహ్మాన్ మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఇటీవల జరిగిన 13వ పార్లమెంటరీ ఎన్నికల్లో బీఎన్‌పీ ఘన విజయం సాధించడంతో ఆయన ప్రధాని పీఠాన్ని అధిష్టించారు. దాదాపు 35 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత బంగ్లాదేశ్‌కు ఒక పురుషుడు ప్రధాని కావడం విశేషం. ఢాకాలోని జాతీయ పార్లమెంట్ సౌత్ ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో బంగ్లాదేశ్ అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్, తారిక్ రెహ్మాన్‌తో ప్రమాణం చేయించారు. ఆయనతో పాటు 50 మంది సభ్యుల మంత్రివర్గం కూడా ప్రమాణం చేసింది. ఈ కేబినెట్‌లో 25 మంది మంత్రులు, 24 మంది సహాయ మంత్రులు, ముగ్గురు టెక్నోక్రాట్‌లు ఉన్నారు. తొలిసారి ఎన్నికైన వారితో పాటు పలువురు కొత్త ముఖాలకు మంత్రివర్గంలో చోటు కల్పించారు.

అంతకుముందు, పార్లమెంట్ సభ్యులుగా బీఎన్‌పీకి చెందిన 209 మంది ఎంపీలు ప్రమాణం చేశారు. అయితే, రాజ్యాంగ సంస్కరణల మండలి ప్రమాణ పత్రంపై సంతకాలు చేయడానికి పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు వారు నిరాకరించారు. తాము కౌన్సిల్ సభ్యులుగా ఎన్నిక కాలేదని, అందుకే ఆ ప్రమాణాన్ని స్వీకరించబోమని బీఎన్‌పీ నేత సలావుద్దీన్ అహ్మద్ స్పష్టం చేశారు. బీఎన్‌పీ వైఖరిని నిరసిస్తూ జమాత్-ఎ-ఇస్లామీ, ఇస్లామీ ఆందోళన్, నేషనల్ సిటిజన్స్ పార్టీ (ఎన్‌సీపీ)లతో కూడిన 11 పార్టీల కూటమి తొలుత ప్రమాణ స్వీకారాన్ని బహిష్కరించాలని నిర్ణయించింది. అయితే, కొద్దిసేపటికే ఈ రాజకీయ డ్రామాకు తెరపడింది. జమాత్ నేతృత్వంలోని కూటమి, స్వతంత్రులు, ఇస్లామీ ఆందోళన్ బంగ్లాదేశ్, ఎన్‌సీపీ ఎంపీలు వేర్వేరుగా ప్రమాణం చేశారు. దేశ చరిత్రలో తొలిసారిగా ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) ఏఎంఎం నసీర్ ఉద్దీన్ కొత్తగా ఎన్నికైన ఎంపీలతో ప్రమాణం చేయించడం గమనార్హం. ఫిబ్రవరి 12న 299 పార్లమెంట్ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో బీఎన్‌పీ 209 సీట్లు గెలుచుకోగా, రాడికల్ ఇస్లామిస్ట్ పార్టీ అయిన జమాత్-ఎ-ఇస్లామీ 68 స్థానాల్లో విజయం సాధించింది. రెండు చోట్ల గెలిచిన తారిక్ రెహ్మాన్, బోగ్రా-6 స్థానాన్ని వదులుకుని, ఢాకా-17 ఎంపీగా ప్రమాణం చేశారు. గత 18 నెలలుగా మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వ హయాంలో పెరిగిన అశాంతి, ఇస్లామిక్ తీవ్రవాదాన్ని అరికట్టడం కొత్త ప్రభుత్వానికి అతిపెద్ద సవాలుగా నిలవనుందని విశ్లేషకులు భావిస్తున్నారు. కాగా, ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భారత కేంద్ర ప్రభుత్వ ప్రతినిధిగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా హాజరయ్యారు. బంగ్లాదేశ్ లో కొలువుదీరిన నూతన ప్రభుత్వానికి ఆయన భారత్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

# ‘ఐబొమ్మ’ రవికి బెయిల్ మంజూరు...
# కోర్టు షరతులు ఇవే!

సినిమా పైరసీ కేసులో సంచలనం సృష్టించిన ‘ఐబొమ్మ’ వెబ్‌సైట్ నిర్వాహకుడు ఇమంది రవికి ఎట్టకేలకు ఊరట లభించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న అతనికి హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టు మంగళవారం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. గత ఏడాది నవంబర్‌లో హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు రవిని అరెస్టు చేసిన విషయం తెలిసిందే. దక్షిణ భారత సినిమాలు, ఓటీటీ కంటెంట్‌ను అక్రమంగా అప్‌లోడ్ చేస్తూ సినీ పరిశ్రమకు వేల కోట్ల రూపాయల నష్టం కలిగించాడనే ఆరోపణలతో రవిపై ఐదు కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో అరెస్టయిన నాటి నుంచి రవి జైల్లోనే ఉన్నాడు. గతంలో అతని బెయిల్ పిటిషన్లను నాంపల్లి కోర్టు, హైకోర్టు తిరస్కరించాయి. తాజాగా మరోసారి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, కఠిన షరతులతో బెయిల్‌కు అంగీకరించింది.

**కోర్టు విధించిన షరతులు**

పాస్‌పోర్ట్‌ను కోర్టుకు సరెండర్ చేయాలి. ప్రతిరోజూ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసుల ముందు హాజరు కావాలి. కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదు. ఇంటర్నెట్ వినియోగించాలంటే పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. ఈ నిబంధనలకు కట్టుబడి ఉండాలన్న ఆదేశాలతో రవి జైలు నుంచి బయటకు వచ్చేందుకు మార్గం సుగమమైంది. ఐబొమ్మ సైట్ వల్ల కొత్త సినిమాలు విడుదలైన గంటల్లోనే పైరసీకి గురవుతుండటంతో చిత్ర పరిశ్రమ తీవ్రంగా నష్టపోయింది. ఈ నేపథ్యంలో రవికి బెయిల్ లభించడం కేసులో కీలక పరిణామంగా మారింది.

## హైదరాబాదులో అక్రమంగా నివసిస్తున్న 23 మంది విదేశీయుల అరెస్ట్

హైదరాబాద్ నగరంలో అక్రమంగా నివసిస్తున్న విదేశీయులపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. గోల్కొండ జోన్ పరిధిలోని టోలిచౌకి పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం రాత్రి భారీ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి, వీసా గడువు ముగిసినా దేశంలోనే ఉంటున్న 23 మంది విదేశీయులను అదుపులోకి తీసుకున్నారు. గోల్కొండ జోన్ డీసీపీ జి. చంద్రమోహన్ ప్రత్యక్ష పర్యవేక్షణలో సుమారు 250 మంది పోలీసు సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు. పారామౌంట్ కాలనీ (గేట్లు 1 నుంచి 4), ఐఏఎస్ కాలనీ, హకీంపేట్ కుంట ప్రాంతాల్లో పక్కా సమాచారంతో పోలీసులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ (ఎఫ్ఆర్ఆర్ఓ) అధికారుల సహాయంతో ఈ సోదాలు జరిగాయి. వివిధ దేశాలకు చెందిన 23 మంది అక్రమంగా నివసిస్తున్నట్లు గుర్తించారు. వీరి వీసా, పాస్‌పోర్ట్ గడువు ముగిసినట్లు తేలింది. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు, అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న 9 గ్యాస్ సిలిండర్లు, చట్టవిరుద్ధంగా నిల్వ ఉంచిన 53 మద్యం బాటిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు మంగళవారం తెలిపారు. ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, నివాస చట్టాలను కఠినంగా అమలు చేస్తామని డీసీపీ చంద్రమోహన్ స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. కాగా, అదుపులోకి తీసుకున్న విదేశీయులు ఏ దేశస్థులనే వివరాలను పోలీసులు వెల్లడించలేదు. టోలిచౌకి, పారామౌంట్ కాలనీ ప్రాంతాల్లో ఆఫ్రికన్ దేశాలకు చెందిన వారు ఎక్కువగా నివసిస్తుంటారు. గతంలోనూ డ్రగ్స్ సంబంధిత కేసుల్లో ప్రమేయం ఉన్న పలువురు విదేశీయులను పోలీసులు అరెస్ట్ చేసి, వారి దేశాలకు తిప్పి పంపిన విషయం తెలిసిందే.

# చదువుతో పాటు ఇవి కూడా ఉండాలి...
## ఈ మేరకు చంద్రబాబు, లోకేశ్ లను కోరుతున్నాను

- మొదటి పేజి తరువాయి

ప్రతిపాదిం చారు. ఆటస్థలాలు లేక నాలుగు గోడల మధ్యే చదువుకు అంకితమవుతున్న విద్యార్థుల శ్రేయస్సు కోసం ఈ చర్యలు అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ, “పిల్లల్లో ఉండే అపారమైన శక్తిని సరైన మార్గంలోకి మళ్లిస్తే వారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారు. వారంలో కనీసం మూడు రోజులైనా వారికి ఫిజికల్ ఫిట్‌నెస్, ఆటలు, ఇతర సహ పాఠ్యాంశ కార్యకలాపాల్లో శిక్షణ ఇవ్వాలి. ముఖ్యంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదివే పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు. దీనివల్ల మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఒత్తిడి తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలకు పాల్పడిన విషాద సంఘటనలు కూడా ఉన్నాయి. ఆటలు ఆడటం వలన ఈ ఒత్తిడి గణనీయంగా తగ్గుతుంది” అని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా ప్రైవేట్ విద్యాసంస్థలకు సొంతంగా ఆటస్థలాలు లేవని, ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రం విశాలమైన మైదానాలు అందుబాటులో ఉన్నాయని నాగబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో “కామన్ ప్లే గ్రౌండ్ సిస్టమ్”ను అమలు చేయాలని సూచించారు. ఈ విధానం ద్వారా జిల్లా పరిషత్, మునిసిపల్, కార్పొరేషన్ పాఠశాలల్లోని మైదానాలను ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు కూడా ఉపయోగించుకోవచ్చని వివరించారు. దీనికోసం ప్రైవేట్ యాజమాన్యాల నుంచి కనీస రుసుము వసూలు చేయాలని, ఆ మొత్తాన్ని సంబంధిత ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య సిబ్బంది నియామకం, మైదానాల నిర్వహణకు వినియోగించాలని సూచించారు. దీనివల్ల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల మధ్య సత్సంబంధాలు, అవగాహన కూడా పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు.

శారీరక దృఢత్వం ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లను ఆయన ఆదర్శంగా చూపారు. “70 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు ఎంతో చురుకుగా ఉన్నారు. ప్రతిరోజూ యోగా చేస్తూ ఉత్సాహంగా పరిపాలన సాగిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గారు కీలక శాఖల బాధ్యతలు నిర్వర్తిస్తూనే మార్షల్ ఆర్ట్స్ సాధన కొనసాగిస్తున్నారు. ఇటీవల ‘టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్’ అనే అంతర్జాతీయ బిరుదు కూడా పొందారు” అని నాగబాబు ప్రశంసించారు. “ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన యువత ఈ దేశానికి కావాలి” అన్న స్వామి వివేకానంద మాటలను ఉటంకిస్తూ, మన విద్యార్థులను కేవలం పుస్తకాల పురుగులుగా కాకుండా శారీరకంగా, మానసికంగా బలమైన యువతగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. చదువుతో పాటు ఫిజికల్ ఫిట్‌నెస్, మార్షల్ ఆర్ట్స్, సెల్ఫ్ డిఫెన్స్, యోగా వంటివి పాఠ్యాంశాల్లో భాగం చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ లను సభ ద్వారా కోరుతున్నానని చెబుతూ నాగబాబు తన ప్రసంగాన్ని ముగించారు.

# ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా దేవుడు శ్రీను

**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,ఫిబ్రవరి 17;** జీలుగుమిల్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్గా దేవుడు శ్రీను ఎన్నికయ్యారు. మంగళవారం జీలుగుమిల్లిలో ఆటో యూనియన్ ఎన్నికలు నిర్వహించారు. శాంతియుత వాతావరణంలో ఆటో యూనియన్ ఎన్నికలు ప్రక్రియ పూర్తయింది. సెక్రటరీగా కేసు బోయిన సత్యనారాయణ ఎన్నికయ్యారు .ఎన్నికైన వారిని ఆటో డ్రైవర్లు శుభాకాంక్షలు తెలిపారు. నూతన ప్రెసిడెంట్ దేవుడు శ్రీను మాట్లాడుతూ ఆటో యూనియన్ ప్రెసిడెంట్గా గత 12 సంవత్సరాల నుంచి ఏకగ్రీవంగా ఎన్నికవుతున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా కట్టుబడి ఉంటానని తెలిపారు. ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు రహదారి నియమ నిబంధనలు పాటించి పోలీస్ వారికి



సహకరించాలని సూచించారు.

పెన్ పవర్
పోలవరం - ఏలూరు
తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి

### రాష్ట్ర అభివృద్ధి విస్మరించి

## కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్న కూటమి ప్రభుత్వం

### జైలు బయట మీడియాతో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 15:**రాష్ట్ర అభివృద్ధిని , ప్రజల సంక్షేమాన్ని విస్మరించి వైసీపీ నేతలపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు రాజకీయాలు చేస్తుందని మాజీ మంత్రి , వైసిపి నాయకులు గుడివాడ అమర్నాథ్ విమర్శించారు. సెంట్రల్ జైల్లో రిమాండ్ లో ఉన్న మాజీ మంత్రి అంబటి రాంబాబును ములాఖాత్ పరామర్శించేందుకు సిద్ధపడగా, నీరసంగా ఉందని అంబటి చెప్పడంతో ఆయనతో వచ్చిన బృందం కలవలేదు. మంగళవారం సెంట్రల్ జైలుకు వచ్చిన ఆయన ఆయన మీడియాతో మాట్లాడుతూ, అంబటి రాంబాబు పై ఆయన ఇంటిపై తెలుగుదేశం నాయకులు గుండాలు దాడి చేయడం అమానుషమని, ఈ దాడి వెనుక హతమార్చాలని కుట్ర ఉందని ఆరోపించారు. దాడికి గురైన వారు జైల్లో ఉన్నారని, చేసిన వారు బెయిల్ పై బయట ఉన్నారని ఇది లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం అమలకు నిదర్శనమన్నారు.

చంద్రబాబు ప్రభుత్వం పాలనా పద్ధతి మార్చుకోవాలని, సంక్షేమంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ఇదే పద్ధతి కొనసాగినట్లయితే వచ్చే తమ ప్రభుత్వంలో రాజ్యాంగబద్ధంగా, చట్టపరంగా బదులు తీర్చుకుంటుందని అన్నారు.

ఎన్నికల హామీలకు కేటాయింపులు లేని బడ్జెట్ ...

ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రూ. 2.50 లక్షల రాష్ట్ర బడ్జెట్ లో కూటమీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కేటాయింపులు లేవని విమర్శించారు. 20 నెలల్లో రెండు లక్షల పైబడి అప్పులు చేశారని, వీటిని ఎక్కడ ఖర్చు చేశారో తెలియడం లేదన్నారు. వచ్చే మూడేళ్ల లో చంద్రబాబు అండ్ కో మరో ఐదు లక్షల వరకు అప్పులు చేయవచ్చునని, అప్పుల కుప్ప వచ్చే వైసీపీ ప్రభుత్వంపై పడుతుందోమోనని ఆందోళన వ్యక్తం చేశారు. గత జగన్ హాయంలో రూ. 3.20 లక్షల కోట్లు అప్పులు చేస్తే, వాటిలో రూ.2.75 కోట్లు ప్రత్యక్షంగా లబ్ధిదారులకే ఇచ్చామని గుర్తు చేశారు. రాష్ట్రంలో విద్య ,వైద్య, వ్యవసాయం వంటి అన్ని ముఖ్య రంగాలలో వందల కోట్ల రూపాయలు కూటమి ప్రభుత్వం బకాయిలు పడిందని విమర్శించారు. ఆయన వెంట కరణం ధర్మశ్రీ, మజ్జి శ్రీనివాసురావు తదితరులు ఉన్నారు.

## సీఎం చంద్రబాబుకు పుష్కరాల ఏర్పాట్లను


# వివరిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి.



**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 17.** గోదావరి పుష్కరాలు వచ్చే ఏడాది జరగనున్నాయి. 12 ఏళ్లకు ఒక్కసారి మాత్రమే జరిగే ఈ పుష్కరాలను అత్యంత ఘనంగా జరపాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం ఉంది. ఈ ఏర్పాట్లకు సంబంధించిన ప్రణాళిక వివరాలను గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మంగళవారం వివరించారు. ఈ సందర్భంగా వెంకటరాజు మాట్లాడుతూ పవిత్రమైన గోదావరి పుష్కరాలకు రాష్ట్ర నలుమూలల నుండే కాకుండా దేశ విదేశాల నుండి సైతం ఎంతో మంది భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు. వారి రాకను పురస్కరించుకుని అందుకు తగ్గ ఏర్పాట్లను ప్రభుత్వం చేయనుందన్నారు. కార్యక్రమంలో భాగంగా అధికారులంతా సమన్వయంతో ముందస్తు ప్రణాళికలు తయారు చేయడం. గోదావరికి ఇరువైపులా సురక్షితమైన ప్రాంతాల్లో స్నానాలు చేయడానికి వీలుగా ఘాట్ల ఏర్పాటు, కనీస అవసరాల్లో భాగంగా పరిశుభ్రమైన త్రాగునీరు సదుపాయం,రాత్రి సమయాల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు, రహదారులపై భక్తుల రాకపోకలను దృష్టిలో ఉంచుకొని రద్దీ ప్రదేశాల్లో ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు, ప్రత్యేక రవాణా ఏర్పాటు, ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు, వైద్య శిబిరాలు, అంబులెన్స్ అత్యవసర వాహనాలు, సీసీటీవీ లు, డ్రోన్లు, ఏఐ వంటి వాటి పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు పరిస్థితిపరిశీలన వంటి వాటితో పాటు పుష్కరాల నిర్వహణలో ఏఐ వినియోగంపై ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేసినట్లు వెంకటరాజు తెలిపారు. ఈ ప్రత్యేక ప్రణాళికలను ముఖ్యమంత్రి చంద్రబాబు కు సమగ్రంగా వివరించగా ఆయన సానుకూలంగా స్పందించారు అన్నారు. ఎమ్మెల్యే మద్దిపాటి వెంట రాజమహేంద్రవరం శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఉన్నారు.

## మై టిడిపి యాప్ ను ఉపయోగించుకోండి..


-- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్ని రాము..



**కోరుకొండ, పెన్ పవర్, ఫిబ్రవరి 17:** మై టీడీపి యాప్ ను తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపయోగించుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్ని రాము అన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ఆదేశాల మేరకు తన మొబైల్లో మై టిడిపి ఆప్ ను ఉపయోగిస్తున్నానని అన్నారు. ఈ యాప్ లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ కార్యక్రమాలు,సంక్షేమ పథకాల సమాచారాన్ని తెలుగులో అందిస్తుంది.

మై టీడీపీ యాప్ యొక్క ప్రధాన ఉపయోగాలు పార్టీ నాయకులతో మరియు క్యాడర్తో నేరుగా కనెక్ట్ అవ్వవచ్చును అని పార్టీ కార్యక్రమాలు,సభలు, ముఖ్యమైన వార్తల నోటిఫికేషన్లు తెలుగులో పొందవచ్చునని మార్ని రాము అన్నారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ నిధుల విడుదలపై బొడ్డు వెంకటరమణ చౌదరి హర్షం..



**కోరుకొండ, పెన్ పవర్, ఫిబ్రవరి 17:** రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి విద్యార్థుల విద్యాభ్యాసానికి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల కోసం 1200 కోట్లు విడుదల చేయడం పట్ల తెలుగుదేశం పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బొడ్డు వెంకటరమణ చౌదరి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం బూరుగుపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలోఆయన మాట్లాడారు.నారా లోకేష్ చొరవ అభినందనీయం

విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు.గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన ఫీజుల బకాయిల వల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న మానసిక ఆందోళనను గమనించి, తక్షణమే స్పందించి నిధులు విడుదల చేయడం లోకేష్ చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.బకాయిల చెల్లింపు: ప్రభుత్వం విడుదల చేసిన 1200 కోట్ల నిధుల వల్ల బీసీ, ఈడబ్ల్యూఎస్, మరియు మైనారిటీ విద్యార్థులకు లబ్ధి చేకూరుతుంది.

యాజమాన్యాలకు ఊరట: కళాశాలల యాజమాన్యాలకు ఫీజులు చెల్లింపు జరగడం వల్ల విద్యా సంస్థల నిర్వహణ మెరుగుపడుతుందని, హాల్ టికెట్ల జారీ వంటి సమస్యలు తొలగిపోతాయని ఆయన అన్నారు.ఆర్థిక ఇబ్బందుల వల్ల పిల్లల చదువు ఆగిపోతుందేమోనని భయపడే తల్లిదండ్రులకు ఈ నిర్ణయం కొండంత అండగా నిలిచిందని చౌదరి పేర్కొన్నారు.

"విద్యార్థులు ధైర్యంగా చదువుకోవాలని, మీ వెనుక ప్రభుత్వం ఉందని లోకేష్ ఇచ్చిన భరోసా ఎంతో గొప్పది" అనిఆయనవ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నులిపురుగుల దినోత్సవం

# విజయవంతం

**కూనవరం,పెన్ పవర్, పిబ్రవరి 17.**జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని టేకులొద్ది, ఎ.యు.పి.ఎస్.ప్రభుత్వఆశ్రమ ఉన్నత పాఠశాలో మంగళవారం హెచ్.ఈ.ఓ.ఎం.సమ్మయ్య,హెచ్.ఎ.సోడిబజారు,ఆద్వర్యంలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా కూటూరు ప్రభుత్వ వైద్యశాలకు సంబంధించిన హెచ్.ఎ.సోడిబజారు మాట్లాడుతూ ఒకటోవ సంవత్సరం పిల్లలునుండి రెండు సంవత్సరాల వయస్సుగల పిల్లలకు సగం టాబ్లెట్ ఇవ్వాలని,రెండు సంవత్సరాల వయస్సు నుండి 5 సంవత్సరాల వయస్సు పిల్లలకు పూర్తి మాత్రపొడిచేసి,నీరుద్వారా వేయించాలి.ఆరు సంవ త్సరాల వయస్సు నుండి 19 సంవత్సరాల వయస్సుగల పిల్లలు సప్పరించి, నమలిమింగాలని అన్నారు. కడుపులో ఉన్న నులిపురుగులు కారణంగా చిన్నపిల్లలకు రక్తహీనత, పోషకాహార లోపం ఏర్పడి శారీరక,మానసిక ఎదుగుదల తగ్గుతుందని అన్నారు.ఈనెల 24న నులిపురుగుల కార్యక్రమం ఉంటుందని మండలప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో హెచ్.ఈ.ఓ.ఎం సమ్మయ్య, హెచ్.ఎ.సోడిబజారు,జయమ్మ,ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## గంగవరం మండలంలో నులిపురుగుల నివారణ కార్యక్రమం విజయవంతం





### 98% మంది పిల్లలకు ఆల్బెండజోల్ పంపిణీ

**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 17:**జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా గంగవరం మండలంలోని మర్రిపాలెం గ్రామంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమాన్ని ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. చిన్నారుల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలవ్యాప్తంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల మొత్తం 4,798 మంది పిల్లలను లక్ష్యంగా నిర్ధేశించారు.ఇందులో 98 శాతం మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను విజయవంతంగా పంపిణీ చేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. మిగిలిన పిల్లలకు కూడా తప్పనిసరిగా మందులు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.గ్రామాలలో ఎవరికైనా ఈ మాత్ర అందకపోయినా, లేదా కార్యక్రమం రోజున గ్రామంలో లేకపోయినా, ఫిబ్రవరి 24న నిర్వహించే 'మాప్-అప్ రౌండ్'లో ఆల్బెండజోల్ మాత్రను తీసుకోవాలని అధికారులు కోరారు. పిల్లలలో నులిపురుగుల నివారణ ద్వారా రక్తహీనత తగ్గి, శారీరక మరియు మానసిక ఎదుగుదల మెరుగుపడుతుందని వివరించారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ భావన, డాక్టర్ శ్వేత, డాక్టర్ నిహిత మాట్లాడుతూ, తల్లిదండ్రులు పిల్లలకు తప్పనిసరిగా ఈ మాత్ర వేయించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసినట్లు తెలిపారు.

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

పెన్ పవర్ బుధవారం 18 ఫిబ్రవరి 2026


# జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మాత్రల పంపిణీ



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఫిబ్రవరి 17 :** జిల్లాలోని ప్రతి విద్యార్థి ఆరోగ్యకరంగా ఉండే విధంగా జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా నులిపురుగుల మాత్రలు పంపిణీ చేసి మింగించడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ తెలిపారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పి. సరిత నులిపురుగుల మాత్రలు పంపిణీ చేసి మింగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలవరం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులు, అంగన్వాడి కేంద్రాల బాలబాలికలు రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్యంగా ఉండేలా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మెడికల్ అండ్ హెల్త్ సిబ్బంది ద్వారా పాఠశాలల్లో నులిపురుగుల మాత్రలు వేయిస్తున్నామని తెలిపారు. ఏ పాఠశాలలోనైనా మాత్రలు వేయు సమయంలో గైర్హాజరైన విద్యార్థులకు ఈ నెల 24వ తేదీన తిరిగి మాత్రలు వేయనున్నట్లు చెప్పారు. ప్రతి విద్యార్థి అల్పాహారం చేసిన తరువాత మాత్రలు నమిలి మింగి, వెంటనే మంచినీరు తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇక్షిత్, బత్తుల మార్గదర్శి, ఎంపీహెచ్వోలు జ్యోతి రాజు, సతీష్, ప్రసాద్, సిహెచ్ నీరజ, వైవివి సత్యనారాయణ, పెదగేద్దాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆగడాలలంక కృపా దేవాలయం 9వ వార్షికోత్సవబ







**ఏలూరుపిబ్రవరి 17 పెన్‌పవర్:** భీమడోలు మండలం ఆగడాలలంక కృపాదేవాలయం 9వవార్షికోత్సవ వేడుకలు సోమవారం సంఘ కాపరులు రెవ. జె. ఎలిజారావు, పాస్టర్ బి. జాన్‌బాబు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుడివాడకు చెందిన దైవజనులు రెవ. జి. ఉజ్జీవం సంఘస్తులకు దైవ సందేశాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కానుకల పండుగ, ప్రతిష్ట ఆరాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘస్తులను ఉద్దేశించి దైవజనులు ప్రసంగిస్తూ దేవుడు ఇచ్చిన సమృద్ధియైన పంటకు కృతజ్ఞతగా, ప్రథమ ఫలాలను అర్పించే విశిష్టదినమని ఇది పరిశుద్ధ సంఘంగా కూడుకుని దేవుని ఆశీర్వాదాలను స్మరించుకుంటూ, సంతోషంగా ఆచరించే ఆరాధనా సమయమని, ఇది క్రీస్తుద్వారా పొందే ఆత్మీయ పంటకు సూచనగా నిలుస్తుందని భోదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ, పరిసరాల ప్రాంతాల విశ్వాసులు, పాల్గొన్నారు. అనంతరం విందుభోజన కార్యక్రమం నిర్వహించారు

## స్వర్ణ మర్రిపాలెంలో అభివృద్ధి పనులపై సమీక్ష

**గంగవరం మండల స్వర్ణ గ్రామ అధికారి గోపన్న దొర ఆదేశాలు**






**గంగవరం, పెన్ పవర్:** మంగళవారం గంగవరం మండలంలోని స్వర్ణ మర్రిపాలెం క్లస్టర్ ఎండపల్లి పంచాయతీ భవనాన్ని స్వర్ణ గ్రామ అధికారి గోపన్న దొర సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ భవనంలో కొనసాగుతున్న పనులను పరిశీలించి, వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అలాగే సచివాలయ పరిధిలో నిర్వహిస్తున్న యుఎస్‌ఎఫ్ , ఈ కేవై సీ సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో చేరేందుకు సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. అనంతరం స్వర్ణ మర్రిపాలెం అంగన్వాడి కేంద్రం మరియు స్థానిక పాఠశాలను సందర్శించి, అక్కడి స్టాక్‌ను పరిశీలించారు. చిన్నారులకు పౌష్టికాహారం సమృద్ధిగా అందేలా చూడాలని అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు ప్రభ, స్థానిక సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అయోధ్య నుండి వచ్చిన మహిమాన్వితమైన శ్రీరాముడి స్వర్ణ ధనుస్సు ( స్వర్ణ కోదండం ) దర్శనం






**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 17.** అయోధ్య నుండి వచ్చిన మహిమాన్వితమైన శ్రీరాముడి స్వర్ణ ధనుస్సు ( స్వర్ణ కోదండం ) అనేక మంది పీఠాధిపతులచే.. అనేక ఆలయాలలో పూజలు అందుకున్న.. రామచంద్ర మూర్తి వారి పాదుకలును

అయోధ్య శ్రీ చల్లా శ్రీనివాస్ శాస్త్రి నేత్రుత్వంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్

గొర్రెల శ్రీధర్ గారి ఆధ్వర్యంలో

భక్తుల దర్శనార్థం

తాడేపల్లిగూడెం పట్టణంలో స్థానిక 17వ వార్డు, శ్రీ విశ్వదుర్గేశ్వరి సమేత ఆనందేశ్వర స్వామి వారి ఆలయం వద్దకు.. తీసుకురావడానికి ముందుగా గొర్రెల శ్రీధర్ కుటుంబ సభ్యులందరితో కలిసి వారి ఇంటివద్ద పూజలు నిర్వహించి.. ఊరేగింపుగా తీసుకువచ్చి భక్తుల దర్శనార్థం..ముందుగా శ్రీ విశ్వ దుర్గేశ్వరి అమ్మవారి ఆలయంలో, తదుపరి శ్రీ సీతా రామాలయంలో, అనంతరం 19వ వార్డు, భాగ్యలక్ష్మి పేటలో.. ఉన్న శ్రీ మారుతి స్వామి వారి ఆలయంలో ఉంచారు

ఈ సందర్భంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని.. ఆ అయోధ్య రాముడి స్వర్ణ ధనుస్సు, స్వామివారి పాదుకలను దర్శించి ఆనందంతో తరించారు

ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు..

ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. ఇటువంటి చక్కటి అవకాశాన్ని కల్పించి ఈ చుట్టుపక్కల ఉన్న ప్రాంత ప్రజలందరికీ కూడా ఆ స్వామివారి స్వర్ణ కోదండం ని మరియు పాదుకలను దర్శించే భాగ్యాన్ని కల్పించినటువంటి.. అయోధ్య శ్రీ చల్లా శ్రీనివాస్ శర్మ కి వారి మిత్ర బృందానికి, పేరిచర్ల మురళీ కృష్ణంరాజు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ.. అలాగే ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన శ్రీ విశ్వదుర్గేశ్వరి అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులకు, శ్రీ సీతారామాలయ ఆలయ కమిటీ సభ్యులకు, శ్రీ మారుతి స్వామి ఆలయ కమిటీ సభ్యులకు మరియు యువసేన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు


## ప్రకాశరావుపాలెం రైతు సేవా కేంద్రంలో భారత్-విస్తార్ కార్యక్రమం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 17.** ప్రకాశరావుపాలెం రైతు సేవా కేంద్రంలో భారత్-విస్తార్ కార్యక్రమం ఘనంగా జరిగిందినల్లజెర్ల మండలం, ప్రకాశరావుపాలెం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో భారత్-విస్తార్ ) కార్యక్రమం ఆన్‌లైన్ ద్వారా ఘనంగా నిర్వహించారు. రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఈరోజు (ఫిబ్రవరి 17, 2026) భారత ప్రభుత్వం ఈ మల్టీలింగ్వల్ ఎఐ-ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించింది. యూనియన్ బడ్జెట్ 2026-27లో ప్రకటించిన ఈ భారత్-విస్తార్, అగ్రిస్టాక్ మరియు ఐ సి ఇర్ డేటాను ఏకీకృతం చేసి, రైతులకు 24/7 "డిజిటల్ వ్యవసాయ నిపుణుడు"గా పనిచేస్తుంది. పంటలు, వాతావరణం, మార్కెట్ ధరలపై రియల్‌టైమ్, వ్యక్తిగతీకరించిన సలహాలను వాయిస్ లేదా మొబైల్ యాప్ ద్వారా అందిస్తుంది. ఈ కార్యక్రమాన్ని డా. ఏ. దేవి వర ప్రసాద్ రెడ్డి, సైంటిస్ట్, డా. బి. పెడబాబు, సీనియర్ సైంటిస్ట్ మరియు డా. ఇ. రేఖ, సైంటిస్టు సమన్వయం చేశారు. స్థానిక రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్ ద్వారా ప్రారంభాన్ని సాక్ష్యంగా చూసి, దీని ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం రైతుల వ్యవసాయాధ్వర్యాలను డిజిటల్ సాంకేతికతతో మరింత సమర్థవంతం చేస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అభివృద్ధికి మైలురాయిగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

## దొరమామిడిలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





**గంగవరం పెన్ పవర్, ఫిబ్రవరి 17 :** ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గంగవరం మండలం దొరమామిడి గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేద ప్రజలను ఉద్దేశించి ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్మన్ నారా భువనేశ్వరి ఆదేశాల మేరకు ఈ శిబిరాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. బయటకు వెళ్లి వైద్యం చేయించుకోలేని లోపలి గ్రామాల ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గంగవరం మండలంలో ఈ నెలలో మొత్తం ఎనిమిది గ్రామాల్లో శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం 17వ తేదీన దొరమామిడి గ్రామంలో, 18న ఎండపల్లి, 19న సూరంపాలెం, 20న జగ్గంపాలెం, 21న రాజవరం, 23న మర్రిపాలెం, 26న ఓజు బంధ, 28న కుసుమరాయి గ్రామాల్లో శిబిరాలు జరుగుతాయని వివరించారు. మంగళవారం దొరమామిడి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో కుంజం రామకృష్ణ దొర ఆధ్వర్యంలో ఎక్స్ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, సర్పంచ్ పండా చంద్రకళ, ఎంపీటీసీ పండా ఆదినారాయణ దొర, పీసా ఉపాధ్యక్షులు మడకం రామారావు దొర, గ్రామ కమిటీ సభ్యుడు పొడుగు నాగేశ్వరరావు, డాక్టర్ ప్రసాద్, ఫార్మసిస్ట్ స్వర్ణ, ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బంది నాని, ఆశ వర్కర్లు శ్యామల, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## అత్తిలి పీహెచ్‌సీ పరిధిలో ఘనంగా నులిపురుగుల నివారణ దినోత్సవం

- 7363 మంది విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ





**అత్తిలి, పెన్ పవర్, ఫిబ్రవరి 17** నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా అత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గ్రాఎజ) పరిధిలో విస్తృత కార్యక్రమం నిర్వహించారు. పీహెచ్‌సీ పరిధిలోని అన్ని పాఠశాలలు, ఆంగన్‌వాడీ కేంద్రాలు (ూాఔజ), డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.

మొత్తం పీహెచ్‌సీ పరిధిలో 7363 మంది విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించినట్లు వైద్యాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కె. నాగరాజు, ఆర్. సురేఖ , డిప్యూటీ హెచ్‌ఈఓ జి. ప్రమీలాదేవి, ఎమ్‌పీహెచ్‌ఎస్ జి. అమ్మాజీ, కూటమి నాయకులు. పోలిశెట్టి చందు, అనాల ఆదినారాయణ, కోటిపల్లి ప్రసాద్, బోడపాటి సూర్య చంద్రరావు, మామిడిశెట్టి నాగబాబు, ఈదూరి రాంబాబు, బొంతు నాగార్జున, మట్టపర్తి శ్రీనివాస్ ,హెల్త్ అసిస్టెంట్లు, ఎమ్‌ఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ లింబ్స్ అందజేత



**కొవ్వూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 17:** దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన వైజాగ్, తూర్పుగోదావరి జిల్లా, గుంటూరు, గద్వాల్ ప్రాంతాలకు చెందిన 9 మందికి ఉచితముగా ఆర్టిఫిషియల్ లింబ్స్ గన్నవరంలోని హీల్ సంస్థ సహకారంతో ఇప్పించడం జరిగింది. ప్రయాణ ఖర్చుల నిమిత్తం తాళ్ళపూడి మంగన్న సర్జికల్ అండ్ మెటర్నిటీ నర్సింగ్ హోమ్ డా. మూర్తి 7 వేల రూపాయలు, బాబు, ప్రవీణ్ 3 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో దేవోక్తి చారిటబుల్ ట్రస్ట్ టీం సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, వేములూరి రాజకుమార్, వరకుమార్, ఏఎస్ఓ జోడాల వెంకటేశ్వరావు పాల్గొన్నారు. కృత్రిమ అవయవాలు కావలసిన దివ్యాంగులు సంస్థను సంప్రదించాలని, 9391089381 నంబర్ ను సంప్రదించినట్లయితే వారికి ఉచితముగా అందిస్తామని తెలియజేశారు.

## తోట రామకృష్ణను సత్కరించిన నాయకులు



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఫిబ్రవరి 17:**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా తోట రామకృష్ణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా రిటైర్ డీఎస్పీ, కాపు నాయకులు రావూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో కొవ్వూరు టౌన్ కాపు సంఘం నాయకులు తోట రామకృష్ణను ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం, కాపు నాయకులు చిట్టూరి అన్నవరం, మైపాల రాంబాబు, గంధం సాయి, చిలమకుర్తి బాబీ, కొయ్యల భాస్కరరావు, యేళ్ళ నరసింహారావు, అడ్డూరి సుబ్బారావు, ఇంటి వీర్రాజు, కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కడియం లో స్పర్శ కుష్టువ్యాధి నివారణా దినోత్సవం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 17:**మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతీయ కుష్టు నివారణా దినోత్సవాన్ని ఈ రోజు ఎం.ఆర్. పాలెం, ఇమ్మానుఎల్ లెప్రోసి కాలనీ, కడియం ప్రాంతంలో నిర్వహించారు. జిల్లా కుష్టు నివారణా అధికారి డా. ఎన్. వసుంధర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కుష్టువ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించే దిశగా వివిధ సూచనలు చేశారు.

ఈ సందర్భంగా డా. ఎన్. వసుంధర మాట్లాడుతూ కుష్టువ్యాధి మైకోబాక్టీరియమ్ లెప్రే అనే సూక్ష్మక్రిమి వల్ల కలిగే సాధారణ చర్మవ్యాధి అని, ఇది పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని తెలిపారు. ప్రారంభ దశలోనే గుర్తించి మల్టీ డ్రగ్ థెరపీ చికిత్సను తీసుకుంటే అంగవైకల్యాన్ని పూర్తిగా నివారించవచ్చని వివరించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఈ చికిత్స పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉందన్నారు.

అంగవైకల్యం ఉన్న రోగులు స్వీయ సంరక్షణ పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖం, చేతులు, కాళ్లను గాయాలు పరిశీలించుకోవడం, , వేడి వస్తువులను నేరుగా తాకకపోవడం, రక్షణాత్మక పాదరక్షలు ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

దాతల సహకారంతో 20 మంది కుష్టు రోగులకు కర్రలు , నడక కర్రలు, వాకర్లు, కళ్లజోడ్లు, దుప్పట్లు, కంచాలు, గ్లాసులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక చర్మమచ్చలు, స్పర్శ తగ్గడం, నరాల వాపు వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలన్నారు.

కుష్టు రోగులను వివక్ష చేయకుండా సమాజంలో గౌరవంగా చూడాలన్నారు.

ఈ కార్యక్రమంలో డా. హారిక (డీఎన్ఎంఓ), డా. జోష్న, పీఎంఓ కె. వీరలక్ష్మి, డీపీఎంఓలు డి. నాగమల్లేశ్వరరావు, కె. వెంకటరావు, ఎస్. మోషే, ఎంఎల్హెచ్పీ శ్రీమతి మనిదీప్తి, ఏఎన్ఎం శ్రీమతి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 34వ వార్డులో రూ. 2 కోట్ల 80 లక్షల పనులకు ఎమ్మెల్యే వాసు శంకుస్థాపన




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 17 :**నగరంలోని అన్ని వార్డుల్లో ప్రజలకు అవసరమైన పనులను ప్రాధ్యానత క్రమంలో చేసుకు వెళుతూన్నామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. నిధులను దుర్వినియోగం చేయడం లేదని ఆయన స్పష్టం చేసారు. స్థానిక 34వ వార్డులో అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ, కూటమి అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు ఈ వార్డులో రూ. 32 లక్షల 25వేల రూపాయల పనులు పూర్తిచేశామన్నారు. ఇపుడు రూ. 14 లక్షల 70వేల రూపాయల విలువైన పనులకు శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. గతం లో రూ. 2 కోట్ల 26 లక్షల రూపాయల పనులు టెండర్ దశలో ఉన్నాయని ఎమ్మెల్యే వాసు తెలిపారు. రోడ్లు, డ్రైన్లు, పార్కులు వంటివి ప్రాధాన్యత క్రమంలో సిటీ నియోజక వర్గంలో చేసుకుంటూ వెళు _న్నామని ఆయన తెలిపారు. డివిజన్ ఇంచార్జ్ కేలం శ్రీను పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొక్కిరాయిలంకలో ఇళ్లముందు మురుగుతో ఇక్కట్లు



**ఏలూరు ఫిభ్రవరి 17 పెన్‌పవర్ :** ఏలూరు రూరల్ మండలం కొక్కిరాయిలంక పంచాయితీ సచివాలయం పక్కవీధిలో కాలువలు స్ధంభించి ఇళ్ల ముందు మురుగు ప్రవహిస్తోంది.స్ధానికులు ఇళ్లలోని వెళ్లాలంటే మురుగులోంచి వెళ్లవలసిన పరిస్ధితి నెలకొందని నివాసితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోజుల తరబడి కాలువలు శేభ్రం చేయకపోవడంతో మురుగు రోడ్లపైక,ఇళ్లలోకి, చేరుతోందని స్ధానికులు చెబుతున్నారు.అధికారులు స్పందించి మురుగునీటి కాలువలు శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు

# వైసిపి హయాంలో ఇళ్ల పట్టాల మాయాజాలం




**-సమగ్ర విచారణ జరిపించాలని బిజెపి డిమాండ్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఫిబ్రవరి 17:** భారతీయ జనతా పార్టీ ప్రజా సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో వార్డుల్లో ప్రజలకు అండగా నిలిచేవిధంగా జనతా వారధి లో వారి సమస్యలపై స్పందిస్తోంది. పేదల ఇండ్ల పట్టాల పేరిట 20192024 మధ్య జరిగిన పంపిణీ పై సమగ్ర విచారణ జరపాలని బిజెపి సీనియర్ నాయకుడు ఏపీ ఆర్ చౌదరి, జనతా వారధి కోకన్వీనర్. బండి సత్య ప్రసాద్. జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ బీవి రామారావు, యానాపు ఏసు తదితరులు డిమాండ్ చేసారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఏపీ ఆర్ చౌదరి మాట్లాడుతూ 20192024 మధ్య వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పేదలకు ఇండ్ల పట్టాల పేరిట జరిగిన నకిలీ పంపిణీ, భూమి చూపించకుండా, ఇల్లు ఇవ్వకుండా పట్టాలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని పేర్కొన్నారు. 'పేదలకు ఉచిత భూ పట్టాలు చూపిస్తూ చేతుల్లో కాగితం పెట్టిందని వాపోయారు. ఈ పట్టాల్లో చాలా నకిలీవని, ఈ పట్టాలు పొందినవారికి స్థలం చూపించలేదనీ, స్థలం ఇవ్వలేదనీ, ఆన్ లైన్ లో పేర్లు ఉంటాయి తప్ప ప్రయోజనం లేదన్నారు .కొత్తగా దరఖాస్తు చేసుకోడానికి వీలులేదన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోది అందరికి సొంత ఇల్లు వుండాలని రాష్ట్రానికి లక్షల్లో ఇండ్లను కేటాయించి వేల కోట్ల రూపాయలు నిధులిస్తే వాటిని నిర్వీర్యం చేస్తూ ఆంధ్రప్రదేశ్ లో పేదవాడి ఆశలతో చెలగాటడటం దారుణమన్నారు. అధికారులు గమనించి చిత్తశుద్ధితో పేదలకు న్యాయం చేయాలన్నారు

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


# భారీ అన్న సమారాధన



- **చిన కాశీ ఆలయ ప్రాంగణంలో**
- **అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**

**టీ నర్సాపురం, పెన్ పవర్,ఫిబ్రవరి 17 :**టీ నర్సాపురం శివాలయంలో మంగళవారం అఖండ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. టీ నర్సాపురం మండల ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భక్తులు వేల మందికి పైగా అన్నదాన ప్రసాదం స్వీకరించినట్లుగా కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు అనుమోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ టీ నర్సాపురం లోనిశ్రీ అన్నపూర్ణ విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో 30వ కళ్యాణ మహోత్సవాలు ఐదు రోజులు పాటు జరిగాయని ఆఖరి రోజు అన్న ప్రసాద కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవము రథోత్సవాలతోపాటు అన్ని కార్యక్రమాలు కూడా విజయవంతం చేసినటువంటి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. శివ సేవకులు రాము పర్వతనేని మురళి, లింగారెడ్డి శ్రీను, దేవరపల్లి లక్ష్మణరావు, తమ్మిన సురేష్ రాజు, నూతి రాంబాబు,మరీదు వెంకట నాగేశ్వరరావు, పమిడి శ్రీను,నూతి నాగరాజు అద్దంకి జగ్గారావు ఫ్యాన్సీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం లో 27 వ అంతర్జాతీయ సదస్సు ఆన్లైన్ కార్యక్రమం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 17.**డా. కె. ధనుంజయరావు, డా. వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి గా బాధ్యతలు స్వీకరించడానికి ముందు, ఆయన ఉద్యాన విశ్వవిద్యాలయం తరుపున ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ కి డైరెక్టర్ గా పనిచేస్తూ, ఆయన ఆరంభించిన "గ్లోబల్ కనెక్ట్" కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 26 అంతర్జాతీయ సదస్సులు ఉద్యాన విశ్వవిద్యాలయం నిర్వహించటం జరిగింది.

ఈ క్రమంలో ఈ రోజు "బ్రీడింగ్, జెనెటిక్స్, జినోమిక్స్ ను ఉపయోగించుకొని బత్తాయి, నిమ్మ లో వ్యాధి నిరోధక శక్తి కలిగిన క్రొత్త రకాలను వృద్ధి చేయటం" పై అంతర్జాల సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి చైర్మన్ గా ఉపకులపతి డా. కే. ధనుంజయరావు వ్యవహరించారు. 27 వ అంతర్జాతీయ సదస్సు ఆన్లైన్ ద్వారా ఈ రోజు నిర్వహించబడింది.

ఈ రోజు సదస్సు లో అమెరికా లోని యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా రివర్ సైడ్ నుండి ప్రఖ్యాత శాస్త్రవేత్త శ్రీమతి డా. చంద్రికా రామదుగు పాల్గొని, రాయలసీమ ప్రాంతంలో బత్తాయి, నిమ్మ పంటలను ఆశించే "సిట్రస్ గ్రీనింగ్" అనే వ్యాధి రైతులకు సవాలు గా మారింది.

ఈ వ్యాధి నివారణ కోసం తీసుకోవాల్సిన చర్యలు గురించి ఈ సదస్సులో చర్చించడం జరిగింది. మొక్క బ్రీడింగ్ స్థాయిలో జెనిటికల్ మార్పులు చేయడం ద్వారా ఆస్ట్రేలియా లైమ్ వంటి రకాలు ఈ తెగులు ను తట్టుకొంటునట్టు అమెరికన్ శాస్త్రవేత్త డా. చంద్రికా తెలియచేశారు. ఆ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉద్యాన విశ్వవిద్యాలయం నకు ఇప్పించాలని ఉపకులపతి కోరారు. త్వరలో ఇందుకు సంబంధించిన అవగాహన ఒప్పందం జరగవచ్చు అని, ఉద్యాన విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్ అండ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డా. సిహెచ్ రూత్ తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. ఏం. మాధవి, డా . రామానందం,పరిశోధనా సంచాలకులు మరియు డా. మధుమతి, యూనివర్సిటీ లైబ్రరేయన్ పాల్గొన్నారు.


## చెట్టున్నపాడు పంచాయితీలో పర్యావరణానికి తూట్లు


**చెత్తను సంపదగా మార్చకుండా తగుల బెడుతున్నారు**



**ఏలూరు పిభ్రవరి 17 పెన్‌పవర్ :** భీమడోలు మండలం చెట్టున్నపాడు పంచాయితీలో చెత్తనుండి సంపద తయారు చేయడానకి నిర్మించిన సంపద కేద్రం నిరుపయోగంగా మారింది.గ్రామంలో సేకరించిన చెత్తను సంపదకేంద్రం వద్ద పారబోసి తగుల బెడుతున్నారు.దీంతో గ్రామంలో పర్యావరణం దెబ్బతిని అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతుఉన్నాయని ప్రజల నుండి ఆందోళన వ్యక్తం అవుతోంది.ఈ చెత్తలోని ప్లాస్టిక్,గ్లాసు,ఇతర వ్యర్ధాలను వేరు చేయాల్సి ఉంది.తడి,పోడి చెత్త ద్వారా సేంద్రీయ ఎరువును తయారు చేసేందుకు పంచాయితీ కార్యాలయం సమీపంలో సంపద కేంద్రాన్ని నిర్మించారు.దీన్ని మరచిన అధికారులు,సిబ్బంది చెత్తను సంపద కేంద్రంవద్ద పోసి దానికి నిప్పు పెడుతున్నారు.దీని వల్ల వచ్చే పొగతో స్ధానికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.అధికారులు స్పందించి చెత్త తగులబెట్టకుండా చూడాలని గ్రమస్తులు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదాలు నివారణకు "డ్రైవర్స్ కి పేస్ వాష్ అండ్ గో కార్యక్రమం





**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఫిబ్రవరి 17:**ప్రజలకు భద్రత, భరోసా కల్పిస్తూ రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసి నేరాలు జరగకుండా కట్టడి చేస్తూ, నేషనల్ హై వే పై రోడ్డు ప్రమాదాలు జరగకుండా "డ్రైవర్స్ కి పేస్ వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని తూర్పు గోదావరి జిల్లా పోలీసులునిర్వహిస్తున్నారు.

తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల ప్రకారం జిల్లా లోని వివిధ పోలీస్ స్టేషన్స్ పరిది లో రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేకంగా పోలీసు బృందాలను, పోలీసు వాహనాలను ఏర్పాటు చేసినారు. ముమ్మరంగా వాహనాల తనిఖీలు, రహదారి ప్రమాదాల నివారణ కొరకు డ్రంక్ అండ్ డ్రైవ్ రాత్రి పూట హైవే పై ప్రయాణించే వాహనదారులకు ఫేస్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కాలేజీలు, స్కూళ్ల వద్ద ఈవ్ టీజింగ్ కట్టడికి డ్రోన్ కెమెరాలతో నిఘా..

జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో గల కాలేజీలు, స్కూళ్ల వద్ద ఈవ్ టీజింగ్, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టేందుకు తూర్పుగోదావరి జిల్లా శక్తి టీం ల ఆధ్వర్యంలో ఉదయం, సాయంత్రం డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

# జాతీయ నులిపురుగుల నిర్మూలనకార్యక్రమంలో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ..

**అడ్డతీగల, పెన్ పవర్, ఫిబ్రవరి17:** అడ్డతీగల మండలం లో మంగళవారం అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కాలేజీ లలో జాతీయ నులిపురుగులు నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడ్డతీగల ఎంపీడీవో కుమార్ 1-19 ఏళ్ల లోపు ఉన్న పిల్లలు అందరికి ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. పిల్లలకు నులిపురుగులు ఉండడం వల్ల ఆకలి లేకపోవడం, కడుపు నొప్పి, వాంతులు, విరోచనాలు, రక్తహీనత, ఎదుగుదల లోపం వంటి సమస్యలు వస్తుంటాయని, వీటిని నివారించడం కొరకు 400 ఎంజిఆల్బెండజోల్ మాత్రలు వేసుకొనుట వలన పిల్లలకు మంచి ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయి అన్నారు. మంగళవారం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల (బాలికలు) అడ్డతీగల ప్రతి విద్యార్థినికి మాత్రలు అందజేయడం జరిగింది. మంగళవారం మాత్రలు తీసుకొని వారు ఈ నెల 24 న మరలా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వై.దేవి ప్రియాంక ఎల్లవరం , పాఠశాల ఉపాధ్యాయులు, ఎల్లవరం మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యార్థుల అభ్యున్నతికి ఉపాధ్యాయుల కృషి చేయాలి. డీఈఓ వాసుదేవరావు.



**గోపాలపురం,పెన్ పవర్, ఫిబ్రవరి 17.** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు పాఠ్యాంశాలు బోధించాలని తూర్పుగోదావరి జిల్లా విద్యాశాఖ అధికారి వాసుదేవరావు సూచించారు. మంగళవారం మండలంలోని గోపాలపురం, రేగులకుంట, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, రేగులకుంట లోని బాలుర వసతి గృహాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆయా పాఠశాలల లోని విద్యార్థులతో నేరుగా మాట్లాడరు. విద్య బోధన, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వాటి అమలు, విద్యార్థుల సమస్యలు తదితర విషయాలపై ఆరాదీశారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులతో మాట్లాడుతూ 100 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు, ఎఫ్ ఎ ఫోర్ పరీక్షలు నిర్వహణ, ప్రీ ఫైనల్ పరీక్షలు తో పాటు ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులు చదివే తీరు వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల మనోభావాలను గుర్తించి వారికి అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలను బోధించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి ఒక్కరు ఉత్తీర్ణులు అయ్యే విధంగా చూడాలని అన్నారు. విద్యార్థుల ప్రతిభ ఆధారంగా తేలికగా అర్థమై పరీక్షలు రాసే విధంగా వారిని తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్పి కొయ్య నాగరాజు తదితరులు ఉన్నారు.

## గ్రామాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి.





**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 17.** గ్రామ అభివృద్ధికి గ్రామస్తుల సహాయ సహకారాలు ఎంతో అవసరమని కరిచర్ల గూడెం గ్రామ సర్పంచ్ పఠాన్ అన్సర్ భాష అన్నారు. గ్రామంలోని ప్రధాన రహదారి ప్రక్కన నూతనంగా నిర్మిస్తున్న మురిగినీటి కాలువ నిర్మాణపు పనులను గ్రామ ప్రముఖులతో కలిసి మంగళవారం సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అన్సర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నాయకులు, గ్రామస్తుల సహాయ సహకారాలు ఎంతో అవసరం అన్నారు. నియోజకవర్గ టిడిపి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు సహకారంతో గ్రామంలో మురికినీటి కాలు నిర్మాణం చేపడుతున్నామన్నారు. 8 లక్షల రూపాయల పంచాయతీరాజ్ నిధులతో 155 మీటర్లు మురుగునీటి కాలువ నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రామ శివారులో ఉన్న శ్రీ విఘ్నేశ్వరుడి ఆలయం నుండి పంచాయతీ కార్యాలయం వరకు మొదట విడతగా ఈ నిర్మాణం జరుగుతుందన్నారు. గ్రామంలో మురికినీటి కాలువలు పూర్తిస్థాయిలో లేకపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దుర్గ, మండల తెలుగు యువత మాజీ అధ్యక్షులు అని శెట్టి త్రిమూర్తులు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ముక్బాల్ భాష, బూత్ కమిటీ సభ్యులు రహీం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ చేశారు.

## హెచ్ డబ్ల్యు ఓ లను వేధిస్తున్న ఎ టి డబ్ల్యూ ఓ కృష్ణమోహన్

### డిప్యూటీ డైరెక్టర్ కు ఫిర్యాదు చేసిన హెచ్ డబ్ల్యు ఓ లు

**వై రామవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 17:** అడ్డతీగల ఏటిడబ్ల్యుఓ కృష్ణమోహన్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో డిప్యూటీ డైరెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని పేరు చెప్పడానికి ఇష్టపడని హెచ్ డబ్ల్యు ఓ లు తెలిపారు.

ప్రతి నెల ఏ టి డబ్ల్యూ ఓ అడ్డతీగల కార్యాలయంలో పెట్టే సమావేశాలలో ప్రైవేట్ వ్యక్తుల ముందు చంపుతా, నరుకుతా అంటూ పరుష పదజాలంతో నిందిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అర్ధరాత్రి సమయములో ఫోన్ చేసి వేధిస్తూ డిడి, పిఓ ఆఫీసులకు సరెండర్ చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ గిరిజన సంక్షేమ శాఖ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని తెలిపారు.


జిల్లా హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ (గిరిజన సంక్షేమ శాఖ) అసోసియేషన్
రిజిస్టర్ నెం.51/91
రంపచోడవరం, పోలవరం జిల్లా, ఆంధ్రప్రదేశ్.
జిల్లా అధ్యక్షులు కారం చిన్నికృష్ణ దొర M.Sc.(Math, Phy), B.Ed., సెల్: 9491859429
జిల్లా ప్రధానకార్యదర్శి కుంజం వెంకన్న దొర M.A., M.A., B.Ed., సెల్: 8688691770
జిల్లా మహిళా ప్రధానకార్యదర్శి చెవల కీర్తి M.Sc., B.Ed., సెల్: 6300672525
జిల్లా కోశాధికారి రొలుపల్లి శ్రీనివాసరెడ్డి B.A., సెల్: 9493752126
గౌరవ జిల్లా అధ్యక్షులు గంటిమళ్ళ సత్యనారాయణ B.A., సెల్: 8309692912
గౌరవ జిల్లా సలహాదారులు ఈర్రం వెంకటేశ్వర్లు దొర B.A., సెల్: 9494002424
జిల్లా ఉపాధ్యక్షులు సోడె అశోక్‌కుమార్ M.Sc., M.A., B.Ed., సెల్: 9000743540
జిల్లా మహిళా ఉపాధ్యక్షులు శ్రీమతి లోచుల చిరంజీవి B.A., B.Ed., సెల్: 8985490866
జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కారం వీరబాబు దొర M.Sc.,B.Ed., సెల్: 9490669671
కార్యవర్గ సభ్యులు శ్రీమతి ఎం.రాజమ్మ, శ్రీమతి కృష్ణాబాయి, శ్రీమతి కె.జి.బి.డి. లక్ష్మీకుమారి, శ్రీమతి ఎ.ఆదిలక్ష్మి, బి.వీరభద్రం, ఎం.సిహెచ్. విష్ణుదొర, కె. రాజబాబు, ఎం.శ్రీనివాసరావు

## గోపాలపురంలో బుధవారం విద్యుత్ కు అంతరాయం. ఈ ఈ అప్పారావు.

**గోపాలపురం, పెన్ పవర్, ఫిబ్రవరి 17.** గోపాలపురం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ నారాయణ అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. గోపాలపురం సెక్షన్ లో వార్షిక మరమ్మత్తులు, ఆర్ డి ఎస్ ఎస్ పనుల నిమిత్తం బుధవారం సాయంత్రం విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. సాయంత్రం మూడు గంటల నుండి 5 గంటల వరకు గోపాలపురం పట్టణ ఫీడర్, గ్రామీణ పేదలకు విద్యుత్ సరఫరా కాదన్నారు. అలాగే స్థానిక సబ్ స్టేషన్ పరిధిలో వ్యవసాయానికి ఉదయం 6 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గ్రహించి సహకరించాలని అప్పారావు కోరారు.

## చైర్ పర్సన్ శైలజకు స్వాగతం పలికిన జగదీశ్వరి.




**పోలవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 17.** రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ రాయపాటి శైలజ మంగళవారం కోట రామచంద్రపురం వచ్చారు. అక్కడ ఉన్న ఐటీడీఏ కార్యాలయంలో అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నిర్వాహకురాలు కొవ్వాసు జగదీశ్వరి శైలజాకు పుష్ప గుచ్చముతో స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమీక్షసమావేశంలో జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ శైలజ మాట్లాడుతూ మహిళల సమస్యలు, వాటి పరిష్కారానికి అధికారులు తీసుకుంటున్న చర్యలు, మహిళల హక్కులు వాటి అమలు తదితర విషయాలు సమావేశంలో చర్చించినట్లు జగదీశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ఆయా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు ఎస్ఎస్సి పరీక్షల నిర్వహణ

### ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలకు హాజరు కానున్న 24,538 మంది అభ్యర్థులు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 17** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశం

మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణపై సమన్వయ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు .ఈ సమావేశానికి జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో లోపాలు లేకుండా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, శానిటేషన్, భద్రతా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని సూచించారు. ప్రశ్నాపత్రాల రవాణా, భద్రపరిచే విధానం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు శాఖ సహకారం తీసుకోవాలని ఆదేశించారు. వైద్యశాఖ ద్వారా అత్యవసర వైద్య సదుపాయాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు.ఎస్ఎస్సి పబ్లిక్ పరీక్షలు మార్చి2026 ఈ నెల 16-03-2026 నుండి 01-04-2026 వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించబడనున్నాయి. పరీక్షలు ప్రశాంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టిందన్నారు .ఈ పరీక్షలకు మొత్తం 24,538 మంది అభ్యర్థులు నమోదు కాగా, రెగ్యులర్ విభాగంలో బాలురు 6,212 మంది, బాలికలు 7,110 మంది కలిపి 13,322 మంది, ప్రైవేట్ విభాగంలో బాలురు 6,343 మంది, బాలికలు 4,873 మంది కలిపి 11,216 మంది హాజరుకా నున్నారు. మొత్తం గా బాలురు 12,555 మంది, బాలికలు 11,983 మంది పరీక్షలకు హాజరుకానున్నారు.జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి కె. వాసు దేవరావు మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షల కేంద్రాల సంఖ్య, హాజరుకానున్న విద్యార్థుల వివరాలు, నియమించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు తదితర ఏర్పాట్లను వివరించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆవ వాంబే అపార్ట్మెంట్స్ లో నిర్జీవంగా ఉన్న పార్క్ కు మోక్షం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 17:** సుమారు ఎనిమిదేళ్లుగా నిర్జీవంగా , తుప్పలతో , చెట్లు పుట్లతో, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిన పార్క్‌కు బీజేపీ నాయకుడు అడపా వరప్రసాద్ చొరవతో పునర్జీవం కలిగింది.

రాజమహేంద్రవరం రూరల్ పరిధిలోని ఆవ రోడ్డులో 16వ వార్డు వాంబే అపార్ట్మెంట్స్ లో ఉన్న పార్క్ గత ఎనిమిదేళ్లుగా నిర్జీవంగా మారి అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారింది. గతం లో పిల్లలు ఆడుకునే ఆట స్థలంగా, వృద్ధులు విశ్రాంతి తీసుకునే ప్రదేశంగా ఉన్న ఈ పార్క్, క్రమంగా నిర్లక్ష్యానికి గురై డంపింగ్ యార్డుగా మారిపోయింది. పగలు, రాత్రి తేడా లేకుండా గంజాయి బ్యాచ్‌లు, మందుబాబుల అడ్డాగా మారడంతో చుట్టుపక్కల నివసించే ప్రజలు, మహిళలు, బాలికలు, పిల్లలు,తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

పార్క్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలు ఈ దుస్థితిపై పలుమార్లు ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ పరిష్కారం కనిపించలేదు. ఈ నేపథ్యంలో బీజేపీ నాయకుడు అడపా వరప్రసాద్ చొరవ తీసుకుని నగరపాలక సంస్థ కమిషనర్ దృష్టికి సమస్యను తీసుకువెళ్లారు. పార్క్ పరిస్థితిని వివరించి, వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

దీనిపై స్పందించిన కమిషనర్ వెంటనే జెసిబి యంత్రాన్ని పంపించి పార్క్‌లో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు పార్క్ లోని తుప్పలు శుభ్రపరిచే పనులను ప్రారంభించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా అడపా వరప్రసాద్ మాట్లాడుతూ, "ఎనిమిదేళ్లుగా మౌలిక సదుపాయాలు లేక, జనసంచారం లేక పార్క్ డంపింగ్ యార్డుగా మారి అసాంఘిక శక్తులకు ఆశ్రయంగా మారిందన్నారు. స్థానిక ప్రజలు పార్క్ వైపు రావాలంటేనే భయపడు తున్నారన్నారు. స్తానిక ప్రజల భద్రత దృష్ట్యా పార్క్‌కు విముక్తి కల్పించేందుకు కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లామని, ఆయన వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు.

పార్క్ చుట్టూ లైట్లు ఏర్పాటు చేయాలని, భద్రత కోసం గేటు నిర్మించాలని అధికారులకు వినతి పత్రం ఇస్తామన్నారు.పార్క్ పునరుద్ధరణతో ఈ ప్రాంత ప్రజలకు సురక్షిత వాతావరణం కలుగుతుందని, పార్కు పరిరక్షణలో స్థానికుల భాగస్వామ్యం అవసరమని ఆశాభావం వ్యక్తం చేశారు.

## జిల్లాలో నులిపురుగుల నివారణ కార్యక్రమం విజయవంతం



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ ఫిబ్రవరి 17**

జిల్లా లో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. నగరం లోని శ్రీకంటిపూడి రామారావు మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. వెంకటేశ్వరరావు విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిశీలకులు డా. గీత పద్మజ, డా. ఎం.వి. పద్మజ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు , అంగన్‌వాడీ కేంద్రాలలో 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల బాలబాలికలకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లాలో మొత్తం 4,06,342 మంది లక్ష్యంగా ఉండగా, 3,82,774 మంది పిల్లలకు మాత్రలు పంపిణీ చేయడం ద్వారా 94.2 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు అధికారులు వెల్లడించారు. మాత్రలు తీసుకోలేని వారికి 24 న నిర్వహించనున్న మాప్-అప్ రౌండ్‌లో మాత్రలు అందజేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారిణి టి. శ్రీదేవి, జిల్లా ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం అధికారి డా. జి. హరిచంద్ర ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రోగ్రాం అధికారులు డా. షమ్మి కుమార్, చిన్నపిల్లల వైద్య నిపుణులు డా. ఇంద్రజ, డైస్ మెడికల్ ఆఫీసర్, కంబాలపేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ హెచ్‌డీఎస్ చైర్మన్ ఏ. శ్రీనివాసు, కంబాలపేట యూపిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా. అనూహ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# దోమలపై హైటెక్ యుద్ధం

**కర్నూలు, ఫిబ్రవరి 17, పెన్ పవర్:** ప్రజారోగ్యానికి పెను సవాల్ విసురుతున్న దోమలపై హైటెక్ యుద్ధానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. దోమల నియంత్రణ కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవలు ఉపయోగించనుంది. ఏఐ ఆధారంగా పనిచేసే స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ ద్వారా దోమలను కట్టడి చేయాలని భావిస్తోంది. ఇందులో భాగంగా తిరుపతిలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ విధానాన్ని పరిశీలించనున్నారు. అక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా మరిన్ని నగరాలకు విస్తరించాలనే ఆలోచనలో ఏపీ ప్రభుత్వం ఉంది. తిరుపతిలో ప్రైవేట్ సంస్థకు ఈ పనులు అప్పగించనున్నారు.దోమలు.. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా.. ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న సమస్య. ప్రజారోగ్యానికి ప్రధాన సవాలు విసురుతున్నవి దోమలే.. ఈ నేపథ్యంలో దోమలపై హైటెక్ యుద్ధానికి ఏపీ ప్రభుత్వం సిద్ధమైంది. టెక్నాలజీ సాయంతో దోమలకు చెక్ పెట్టాలని భావిస్తోంది. అందులో భాగంగా కృత్రిమ మేధ ఆధారంగా పనిచేసే స్మార్ట్ దోమల నిఘా వ్యవస్థ (స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్) అందుబాటులోకి తెస్తోంది ఏపీ ప్రభుత్వం. ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో తొలుత ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించనున్నారు. ఇక్కడ వచ్చే ఫలితాల ఆధారంగా రాష్ట్రంలోని ఇతర ప్రధాన నగరాలకు ఈ స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్ విస్తరించే ఆలోచనలు చేస్తున్నారు.స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్‌లో భాగంగా తొలుత ముందుగా నిర్ణయించిన కొన్ని ప్రాంతాలలో ఐవోటీ పరికరాలు ఏర్పాటు చేస్తారు. ఈ పరికరాలు ప్రత్యేకమైన వాసన కలిగి ఉంటాయి. ఫిరమోన్ సాయంతో ఈ ప్రత్యేక వాసన వచ్చేలా అధికారులు వీటిని రూపొందించారు. దీంతో దోమలను ఇవి సులువుగా ఆకర్షిస్తాయి. దీని ద్వారా ఆ ప్రాంతంలో దోమల సాంద్రత ఎలా ఉంది.. అవి ఏ జాతి దోమలు, వాటి లింగం ఏంటనే వివరాలను ఈ ఐవోటీ పరికరాలు గుర్తిస్తాయి. ఈ సమాచారాన్ని వెంటనే సెంట్రల్ డ్యాష్ బోర్డుకు పంపిస్తుంది. ఈ డ్యాష్ బోర్డు.. ఏఐ సాయంతో ఈ వివరాలను విశ్లేషించి.. ఆ ప్రాంతంలో దోమల తీవ్రత ఎలా ఉందనే దానిపై అధికారులను అప్రమత్తం చేస్తుంది. ఆ తర్వాత దోమల నియంత్రణ కోసం డ్రోన్ల సాయంతో మందులను పిచికారీ చేసేలా ప్రణాళికలు రచించారు.మరోపతి తిరుపతిలో దోమలు అధికంగా ఉండే 250 హాట్‌స్పాట్లు గుర్తించారు.

వీటిలోని కొన్ని ప్రాంతాలలో జాప్ ట్రాపులు, ఐవోటీ సెన్సార్లు ఏర్పాటు చేయనున్నారు. 20 లక్షలతో నాలుగుచోట్ల ఈ పరికరాలను ఏర్పాటు చేయనున్నారు. అలాగే తిరుపతిలో ఈ పనులను ఓ ప్రైవేట్ సంస్థకు అప్పగించనున్నారు. ఈ నాలుగుచోట్ల వచ్చే ఫలితాల ఆధారంగా తిరుపతి మొత్తం ఈ సేవలు విస్తరించే ఆలోచనలో అధికారులు ఉన్నారు. ఈ స్మార్ట్ మస్కిటో సర్వేలెన్స్ సిస్టమ్‌ను తిరుపతితో పాటుగా విశాఖ, విజయవాడ, కర్నూలు, కాకినాడ, నెల్లూరు, రాజమండ్రి ప్రాంతాల్లో అమలు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఏప్రిల్ 1 నుంచి రైల్వే జోన్...

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 17, పెన్ పవర్:** దక్షిణ కోస్తా జోన్ కార్యకలాపాలకు సంబంధించి కీలక ముందడుగు పడుతోంది. విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటవుతున్న జోన్ కార్యకలపాలు ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులకు సమాచారం వచ్చినట్లు తెలుస్తోంది. ఏప్రిల్ 1న కొత్త రైల్వే జోన్కు అపాయింటెడ్ డేగా ప్రకటించబోతున్నారట. ఈ నెలాఖరుకు ప్రకటన వస్తుందని చెబుతున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రజలు, ముఖ్యంగా ఉత్తరాంధ్రవాసుల కల నెరవేరబోతోంది. కొత్త రైల్వే జోన్‌కు సంబంధించి అపాయింటెడ్ డేకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. అన్ని కుదిరితే ఏప్రిల్ 1 నుంచి కొత్త రైల్వేజోన్ కార్యకలాపాలు ప్రారంభించాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే విభజన ప్రక్రియలో భాగంగా.. ఆరు డివిజన్లు విడిపోతున్నాయి. దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో సికింద్రాబాద్, హైదరాబాద్, నాందేడ్‌లు మాత్రమే ఉంటాయి. కొత్తగా దక్షిణ కోస్తా జోన్ ఏర్పాటు కాబోతోంది.. అందులో కొత్తగా ఏర్పడే విశాఖపట్నం డివిజన్, తూర్పుకోస్తా జోన్‌లో కొంతభాగం, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు కలిపి ఉంటాయి.కొత్తగా ఏర్పాటవుతున్న రైల్వే జోన్‌కు ఏప్రిల్ 1న అపాయింటెడ్ డేగా ప్రకటించే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటి నుంచి చూస్తే ఆరు వారాల సమయం ఉంది.. మరి అంత తక్కువ సమయం సరిపోతుందా అనే అంశంపై కూడా తెరపైకి వచ్చింది. త్వరలోనే దీనిపై ఓ క్లారిటీ వస్తుందని.. ఈ నెలాఖరు లోపు కొత్త జోన్ అపాయింటెడ్ డేపై నోటిఫికేషన్ వస్తుందని భావిస్తున్నారు. రైల్వే బోర్డుకు తొమ్మిది నెలల క్రితమే డివిజన్ల వారీగా విభజన ప్రక్రియతో పాటుగా మిగిలిన అంశాలపై డీపీఆర్ పంపించారు. ఈ మేరకు విభజన ప్రక్రియను చేపట్టారు. ఈ నెలలోనే అపాయింటెడ్ డే ప్రకటిస్తారని భావిస్తున్నారు.కేంద్రం ఆంధ్రప్రదేశ్ విభజన సమయంలో విశాఖపట్నం కేంద్రంగా కొత్తగా రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. గత పదేళ్లుగా కొత్త రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్రం నుంచి వినతులు అందజేశారు. గతేడాది ఫిబ్రవరి నెలలో కేంద్ర కేబినెట్ కొత్త రైల్వే జోన్‌కు ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి కొత్త రైల్వే జోన్‌కు జీఎంతో పాటుగా అవసరమైన అధికారుల్ని, మిగిలిన కసరత్తును చేపట్టింది. ఈ మేరకు అవసరమైన సరిహద్దుల్లో మార్పులు చేర్పులు, రైళ్ల నిర్వహణ, ఆదాయ వ్యయాలు వంటి అంశాలపై కసరత్తు చేశారు. ఇప్పుడు అపాయింటెడ్ డేను ప్రకటించే దిశగా అడుగులుపడుతున్నాయి. అలాగే ఆయా డివిజన్లలో మార్పులు, చేర్పులు చేయనున్నారు.విశాఖపట్నంలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ జీఎం తాత్కాలిక కార్యాలయాన్ని సిరిపురంలో ఉన్న డెక్ భవనంలో ఏర్పాటు చేస్తున్నారు. అక్కడ రెండు అంతస్తుల్ని లీజు కింద తీసుకున్నారు. అలాగే దక్షిణ కోస్తా రైల్వే జోన్ శాశ్వత ప్రధాన కార్యాలయం పనులు కూడా వేగవంతం అయ్యాయి. ముడసర్లోవలో ఏపీ సర్కార్ భూమిని కేటాయించగా.. అక్కడ పనులు ప్రారంభం అయ్యాయి.. గతేడాది జనవరిలో ప్రధాని మోదీ ఈ పనులకు వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేశారు. మొత్తం 54 ఎకరాలను కార్యాలయం కోసం కేటాయించారు. రూ.192 కోట్లతో పరిపాలనా భవనానికి ఖర్చవుతుందని అంచనా వేశారు.. 12 అంతస్తుల్లో భవనం నిర్మిస్తున్నారు.


## కొత్త బాధ్యతలతో జేడీ

**ఒంగోలు, ఫిబ్రవరి 17, పెన్ పవర్:** జేడీ లక్ష్మీనారాయణ.. తెలుగు ప్రజలకు పరిచయం అక్కరలేని పేరు. ఉమ్మడి రాష్ట్రంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి మరణానంతరం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్సార్ కొడుకు, మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిపై పెట్టిన అక్రమాస్తుల కేసు విచారణతో సీబీఐ డైరెక్టర్‌గా జేడీ లక్ష్మీనారాయణ గుర్తింపు పొందారు. తర్వాత ఉద్యోగం నుంచి స్వచ్ఛంద రిటైర్మెట్ తీసుకున్న ఆయన రాజకీయాల్లోకి వచ్చారు. పార్టీ పెట్టారు. 2019 ఎన్నికల్లో పార్టీ తరఫున అభ్యర్థులను నిలిపి పోటీ చేశారు. కానీ అప్పటి వైసీపీ ధాటికి ఒక్క సీటు కూడా గెలవలేదు. తర్వాత విశ్లేషకుడిగా, మోటివేటర్‌గా కొనసాగుతూ వచ్చారు. మహారాష్ట్ర కేడర్ ఐపీఎస్ అయిన లక్ష్మీనారాయణ ఇప్పుడు కొత్త ఉద్యోగంలో చేరారు. మేఘా ఇంజినీరింగ్ అనుబంధ సంస్థ ఈవీ ట్రాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నియామకాన్ని సంస్థ లింక్డ్ఇన్‌లో ప్రకటించింది.ఎన్ఐటీ వరంగల్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ బీటెక్, ఐఐటీ మద్రాస్‌లో ఎంటెక్ పూర్తి చేసిన ఆయన అశోక్ లేల్యాండ్ ఆర్ అండ్ డీలో కెరీర్ ప్రారంభించారు. 1990 బ్యాచ్ మహారాష్ట్ర కేడర్ ఐపీఎస్‌గా ముంబైలో అడిషనల్ డైరెక్టర్ జనరల్‌గా ఉద్యోగ విరమణ చేశారు. 2006--13 మధ్య సీబీఐలో జగన్ అక్రమాస్తుల కేసు సహా హైప్రొఫైల్ దర్యాప్తులు చేపట్టారు.పదవీవిరమణ తర్వాత జనసేన పార్టీ తరఫు విశాఖపట్నం ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2023లో జై భారత్ నేషనల్ పార్టీ స్థాపించారు. తూర్పు గోదావరి ధర్మవరంలో పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం కూడా చేశారు. కుమారుడు ఆల్ ఇండియా సర్వీసులో పనిచేస్తున్నారు.హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే ఈవీ ట్రాన్స్ దేశంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ బస్ ఆపరేటర్. తెలంగాణ ఆర్టీసీ ఒలెక్ట్రా బస్సులు, ముంబై, పుణే, గోవాలోని వాహనాలు తయారు చేస్తుంది. లక్ష్మీనారాయణ ఆర్థిక, కార్యాంగ నిర్వహణ అనుభవం సంస్థ విస్తరణకు ఉపయోగపడుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే.. ఇటీవల లక్ష్మీనారాయణ భార్య ఆన్‌లైన్ ట్రేడింగ్ స్కామ్‌లో రూ.2.58 కోట్లు కోల్పోయారు. లాభాలు హామీ ఇచ్చి మోసం చేసినవారిపై జనవరిలో సైబర్ క్రై మ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## హిందూపురంలో షాకింగ్ వీడియో

అనంతపురం, ఫిబ్రవరి 16, పెన్ పవర్: సమాజంలో మహిళల పట్ల, చిన్నారుల పట్ల అమానుషాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఎప్పటికప్పుడు ఇవి వెలుగు చూస్తున్నా.. పోలీసులు కఠిన చర్యలకు దిగుతున్నా నియంత్రణలోకి రావడం లేదు. ఈ లైంగిక వేధింపులకు సంబంధించి రాజకీయ నేతలపై కూడా ఆరోపణలు వస్తున్నాయి. అటువంటిదే మరో ఘటన సోషల్ మీడియా ద్వారా వెలుగులోకి వచ్చింది. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని హిందూపురం నియోజకవర్గంలో ఓ మైనర్ బాలికపై.. ఓ పార్టీకి చెందిన గ్రామ నాయకుడు వేధింపులకు దిగాడు. వికృత చేష్టలకు పాల్పడ్డాడు. సోషల్ మీడియాలో పెడతానని బెదిరించి అఘాయిత్యానికి ప్రయత్నించాడు. ప్రస్తుతం ఈ వీడియో విపరీతంగా వైరల్ అవుతోంది.ఇటీవల మహిళలపై లైంగిక వేధింపులకు సంబంధించిన వీడియోలు ఎక్కువగా వెలుగులోకి వస్తున్నాయి. ప్రధానంగా రాజకీయ పార్టీల నేతలు ఈ వేధింపులకు దిగుతున్నారు. బాధితులుగా మారుతున్న వారు ఆ వీడియోలను బయటపెట్టి న్యాయం చేయాలని కోరుతున్నారు. మరోవైపు నేరాలకు పాల్పడుతున్న వారు ఆ వీడియోలను తీసి పైశాచిక ఆనందం పొందుతున్నారు. ఈ క్రమంలో ఆ వీడియోలు బయటకు వస్తున్నాయి. అయితే ఈ మొత్తం వ్యవహారంలో మహిళలు, చిన్నారులు బాధితులుగా ఉండగా.. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రత్యర్థులు ఈ వీడియోలను వైరల్ చేస్తున్నారు.హిందూపురం నియోజకవర్గంలో ఓ గ్రామానికి చెందిన చోటా నాయకుడు.. ఓ మైనర్ బాలిక పట్ల అమానుషంగా ప్రదర్శించాడు. అసభ్యకరంగా ప్రవర్తిస్తూ లైంగిక దాడికి ప్రయత్నిస్తున్న వీడియోలు ఇప్పుడు బయటకు వచ్చాయి. సదరు నాయకుడు పాఠశాలకు వెళ్తున్న బాలికను ట్రాప్ చేసి.. ఓ ఇంటికి తీసుకెళ్లి లైంగిక దాడికి ప్రయత్నించే క్రమంలో.. వికృత చేష్టలకు పాల్పడ్డాడు. అలా చేసి సెల్ఫోన్లో చిత్రీకరించి.. తిరిగి బాధితురాలను బ్లాక్ మెయిల్ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ వీడియోలు బయటకు రావడంతో.. సదరు నేతపట్ల ఆరోపణలు వచ్చి పడుతున్నాయి. ప్రధాన నాయకుడికి అనుచరుడిగా ప్రచారం నడుస్తోంది.

# రకాల మెంబర్ షిప్ తో జనసేన



**విజయవాడ, ఫిబ్రవరి 17, పెన్ పవర్:**
జనసేన పార్టీ తన సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కార్యకర్తల భాగస్వామ్యాన్ని క్రమబద్ధీకరించేందుకు సరికొత్త సభ్యత్వ విధానాన్ని ప్రవేశపెట్టింది. ఈ క్రమంలో పార్టీలో మూడు రకాల సభ్యత్వ వర్గాలను నిర్ణయించింది. జనసేన పార్టీ తన శ్రేణులను మూడు విభాగాలుగా విభజించింది. మొదటి వారిని ఉద్యమి గా పిలుస్తారు. వీరు పార్టీపై నమ్మకం, అభిమానంతో ప్రాథమిక సభ్యత్వం తీసుకున్న వారు. రెండవ కేటగిరీకి చెందిన వారిని సాధక్ అని పిలుస్తారు. వీరు కేవలం సభ్యులుగానే కాకుండా, పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేస్తూ, పార్టీ ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లే క్రియాశీలక పాత్ర పోషిస్తారు. ఇక మూడవ కేటగిరీలోకి ప్రధాతలు వస్తారు. వీరు పార్టీకి వివిధ రూపాల్లో ఆర్థికంగా లేదా మేధోపరంగా అండగా నిలుస్తూ, నాయకత్వ బాధ్యతలు చేపట్టి పార్టీ బలోపేతానికి కృషి చేస్తారు.సభ్యత్వ నమోదు ప్రక్రియను పారదర్శకంగా మరియు సులభంగా నిర్వహించేందుకు జనసేన పార్టీ డిజిటల్ పద్ధతులను అవలంబిస్తోంది. ప్రతి సభ్యుని వివరాలను ఆన్‌లైన్ డేటాబేస్‌లో నిక్షిప్తం చేయడం ద్వారా, భవిష్యత్తులో వారికి ఇన్సూరెన్స్ వంటి ప్రయోజనాలను అందించాలని పార్టీ భావిస్తోంది. ముఖ్యంగా యువతను ఈ ఉద్యమి-సాధక్-ప్రధాత ' విధానం వైపు ఆకర్షించడం ద్వారా పార్టీలో జవాబుదారీతనం పెరుగుతుందని నాయకత్వం ఆశిస్తోంది.ఏపీలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రతి గ్రామం, వార్డులో జనసేన జెండాను రెపరెపలాడించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం సాగుతోంది. సాధారణ సభ్యుల నుండి నాయకుల వరకు వారి పనితీరు , అంకితభావాన్ని బట్టి ఈ వర్గీకరణలో గుర్తింపు లభిస్తుంది. ఈ నూతన విధానం ద్వారా పార్టీ కేడర్‌లో కొత్త ఉత్సాహం నింపడంతో పాటు, క్రమశిక్షణతో కూడిన రాజకీయ వ్యవస్థను నిర్మించాలని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు.

# పాపం... కొణతాల..

**విశాఖపట్టణం, ఫిబ్రవరి 17, పెన్ పవర్:**
సీనియర్ మోస్ట్ లీడర్. థర్టీ ఇయర్స్ ఇండస్ట్రీగా పేరున్న నేత.. గతంలో ఓసారి మంత్రి అయ్యారు. గత రెండేళ్లుగా అమాత్య యోగంపై తెగ ఆశలు పెట్టుకున్నారు. కానీ ఆయన అంచనాలు తలకిందులు అవుతూ వస్తున్నాయి. దీంతో ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన ఆ పొలిటీషియన్ తన స్టైల్‌ను మార్చేశారన్న టాక్ వినిపిస్తోంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇప్పుడున్న పొలిటీషియన్లందరి కంటే ఆయన చాలా సీనియర్. ఒకప్పుడు జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పేవారు. 1989లోనే ఫస్ట్ టైమ్ కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత అదే సీటు నుంచి మరోసారి ఎంపీ అయ్యారు. ఇక 2004లో ఎమ్మెల్యే అయి ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి ఏకైక మంత్రిగా ఐదేళ్లు తన హవా నడిపించారు కొణతాల. ఇక 2009లో ఓడిపోవడంతో ఆయన పొలిటికల్ గ్రాఫ్ ఎత్తు పల్లాలు చూడాల్సి వచ్చింది. అప్పుడు గనుక కొణతాల గెలిచి ఉండి ఉంటే రాజకీయం వేరేగా ఉండేదని చెప్తుంటారు.2009లో ఓటమితో పదిహేనేళ్ల పాటు పొలిటికల్‌గా చాలా ఇబ్బందులను ఫేస్ చేశారు కొణతాల. అయితేనేం 2024లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ పిలిచి మరీ కొణతాలకు సీటు ఇచ్చారు. అలా ఆయనకు తిరిగి ఎమ్మెల్యేగా చాన్స్ దక్కింది. అయితే ఒకప్పుడు విశాఖ జిల్లాలో సింగిల్ హ్యాండ్ గణేష్‌లాగా హవా నడిపించిన కొణతాల..ఇప్పుడు అందరిలానే ఎమ్మెల్యేగా ఉండిపోవాల్సి వచ్చింది. కానీ బ్యాక్ గ్రౌండ్ చూస్తే మాత్రం అయ్యో..అంత పెద్ద నాయకుడు ఇలా ఉండిపోయారేంటన్న చర్చ కూడా నడుస్తుంది.అయితే ఇప్పుడు జనసేనలో సీనియర్ మోస్ట్ లీడర్లలో అనకాపల్లి జిల్లాకు చెందిన కొణతాల రామకృష్ణ ఒకరు. ఈ క్రమంలో విశాఖ జిల్లాతో పాటు ఉత్తరాంధ్ర పాలిటిక్స్‌పై పూర్తి అవగాహన ఉన్న కొణతాలకు మంత్రి పదవి దక్కుతుందని అంతా ఊహించారు. పైగా బలమైన బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిగా ఉన్నారాయన. ఆ సామాజికవర్గానికి 25 ఏళ్ల క్రితం చివరి సారిగా మంత్రి యోగం దక్కింది. మళ్లీ ఇంతవరకూ ఆ ఛాన్స్ రానే లేదు. దాంతో విశాఖలో అనేక నియోజకవర్గాల్లో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావితం చూపించగల గవర సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్ ఉంది. కానీ అది ఎందుకో కుదరలేదు.ఇక ఈ ఏడాది మధ్యలో మంత్రి వర్గ విస్తరణ జరగబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. దాంతో అనకాపల్లి జిల్లా నుంచి కొణతాల రామకృష్ణకు జనసేన కోటాలో మంత్రి పదవి ఖాయమని టాక్ నడుస్తోంది. ప్రస్తుతం జనసేనలో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చారు. పార్టీకి మరో మంత్రిపదవి దక్కితే అది నాగబాబుకు ఇస్తారనే చర్చ ఉండేది. అయితే ఒకే కులానికి ..ఒకే కుటుంబానికి అన్ని పదవులు ఇచ్చారన్న విమర్శలు ఫేస్ చేయాల్సి వస్తుందని జనసేన అధినాయకత్వమే..నాగబాబును మంత్రి చేయాలనుకున్న డెసిషన్‌ను వెనక్కి తీసుకున్నట్లు చెబుతుంటారు. దీంతో బీసీల నుంచి కీలక నేతకు మంత్రి పదవి ఇస్తే బాగుంటుందన్న ఆలోచన జనసేనలో ఉందని అంటున్నారు. పైగా గోదావరి జిల్లాల తర్వాత ఉత్తరాంధ్ర జిల్లాలలో జనసేనకు మంచి బలం ఉంది. ఆరు ఎమ్మెల్యే సీట్లను ఇక్కడ ఆ పార్టీ గెలుచుకుంది. ఫ్యూచర్ పాలిటిక్స్‌ను దృష్టిలో పెట్టుకుని కొణతాలకు మంత్రి పదవి ఇవ్వొచ్చన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.మంత్రి పదవి రేసులో కొణతాల ఉన్నారని చర్చ జరుగుతున్న వేళ..బడ్జెట్ సమావేశాలలో ఆయన ఏకంగా సీఎం చంద్రబాబు ఫ్యామిలీ మొత్తాన్ని పొగిడేశారు. చంద్రబాబు, లోకేశ్‌ను మాత్రమే కాదు భువనేశ్వరి, బ్రాహ్మణి, ఆఖరికి దేవాంశ్‌ను కూడా పొగడ్తలతో ముంచెత్తారు కొణతాల. ఒకే కుటుంబంలో అందరూ ప్రతిభావంతులే అని కొణతాల చెప్పుకొచ్చారు. ఈ మధ్య ఆ కుటుంబంలోని వారంతా వివిధ రంగాల్లో సత్తా చాటి అవార్డులు అందుకున్నారని ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేసి చర్చకు తెరదీశారు. అయితే ఉన్నట్లుండి ఆయన చంద్రబాబు కుటుంబాన్ని మొత్తం పొగిడేయడం హాట్ టాపిక్ అవుతోంది. పైగా జనసేన ఎమ్మెల్యేగా ఉంటూ టీడీపీ వారి కంటే ఎక్కువగా బాబు కుటుంబాన్ని కొణతాల పొగడటం వెనక మంత్రి పదవి కోరికలు ఉన్నాయా అన్న చర్చ సాగుతోంది.కొణతాలకు మంత్రి పదవి ఇవ్వాలా? వద్దా? అనేది పవన్ నిర్ణయమని..కొణతాల చంద్రబాబును పొగిడింది మంత్రి అందుకోసమేనన్న ప్రచారం సరికాదన్న అభిప్రాయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా తన పొలిటికల్ ట్రాక్ రికార్డ్ లో ఎప్పుడూ రెబల్ స్టార్‌గా ఉన్న కొణతాల..గతంలో ఎప్పుడూ ఇంతలా ఎవరినీ పొగడలేదన్న చర్చ మాత్రం ఆసక్తికరంగా మారింది.

# రోజుకో ఏడుగురు ఎమ్మెల్యేలతో భేటీ

**విజయవాడ, ఫిబ్రవరి 17 పెన్ పవర్:**
పవర్‌లోకి వచ్చి ఆల్రెడీ ఇరవై నెలలు అవుతుంది. ఇప్పటిదాకా అభివృద్ధి, సంక్షేమంపైనే ఫుల్ ఫోకస్ నడిచింది. త్వరలోనే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎలక్షన్స్ రాబోతున్నాయ్. ఇప్పుడు పార్టీపై కాన్సన్‌ట్రేషన్ షిఫ్ట్ చేశారు సీఎం చంద్రబాబు నియోజకవర్గంలో సమస్యలు ఏంటి.?ప్రజల్లో ప్రభుత్వంపై ఎలాంటి ఒపీనియన్ ఉంది.? స్థానికంగా ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేశారా.? మీకేం కావాలి.? పార్టీ పరంగా ఏం చేయాలి.? ప్రభుత్వ పరంగా చేసి పెట్టాల్సిన పనులు ఏంటి.? మీ వ్యక్తిగత సమస్యలు ఏమైనా ఉన్నాయా.? అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖాముఖి నిర్వహిస్తున్నారు. సమస్యలు చెప్పుకునేందుకు..తప్పులు సరిదిద్దుకునేందుకు అవకాశం ఇవ్వలేదనే విమర్శలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకునే పనిలో పడ్డారట. అసలే అసెంబ్లీ బడ్జెట్ సెషన్ నడుస్తుంది.ఎమ్మెల్యేలంతా 9 గంటల వరకు సభలో ఉండాలని ఇప్పటికే బాబు ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలంతా బడ్జెట్ సమావేశాలు అయిపోయే వరకు విజయవాడలోనే ఉండే అవకాశం ఉంది. దీంతో ఇదే సమయంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వరుసగా భేటీ అవుతూ..ఎక్కడిక్కడ సమస్యలకు చెక్ పెట్టి.. అంతా సెట్ చేసే ప్లాన్ చేస్తున్నారట.అటు మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతిరోజూ ఏడుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో డిన్నర్ మీట్ అవుతున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకూ ఈ భేటీలు జరగనున్నాయి. రోజూ ఒక్కో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, వారి కుటుంబసభ్యులతో నారా లోకేశ్ డిన్నర్ భేటీలు కంటిన్యూ కాబోతున్నాయి. నారా లోకేష్‌తో జరిగే ఈ డిన్నర్ మీట్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా వారి కుటుంబసభ్యులు కూడా హాజరవుతున్నారుఈ విందు సమావేశాల్లో నియోజకవర్గాల్లోని సమస్యలపై చర్చించడంతో పాటు..ఎమ్మెల్యేలతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తుందని నారా లోకేశ్ భావిస్తున్నారు. ఇలా అటు సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులకు డైరెక్షన్స్ ఇస్తూ..ఫ్యూచర్ పాలిటిక్స్‌పై దిశానిర్దేశం చేస్తున్నారట. లోకేశ్ అయితే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను బాండింగ్ పెంచుకునేలా..కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా చేస్తుంటే..ఎక్కడా అసంతృప్తులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారటగత ప్రభుత్వ హయాంలో సీఎం అపాయింట్మెంట్ దొరకడం లేదంటూ అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా గగ్గోలు పెట్టినట్లు కథనాలొచ్చాయి. పైగా తమ హయాంలో సీఎంవో నడపాల్సినంత గొప్పగా నడపలేకపోయామని వైసీపీ నేతలే చెప్తుంటారు. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుందనే ఆవేదనతో కొంతమంది ఎమ్మెల్యేలు కక్కలేక, మింగలేక మిన్నకుండిపోయి ఎన్నికల తర్వాత బరస్ట్ అయిపోయారు.మరికొందరు అయితే ముందు నుంచే ఆఫ్ ది రికార్డ్‌లో తమ ఆగ్రహాన్ని, ఫ్రస్ట్రేషన్‌ను వెళ్లగక్కిన సందర్భాలున్నాయి. అయితే తమ పార్టీలో, ప్రభుత్వంలో పరిస్థితికి తావు లేకుండా అటు సీఎం చంద్రబాబు, ఇటు మంత్రి లోకేశ్ సరికొత్త ఆలోచన చేశారని తెలుస్తోంది. తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అయినా పూర్తిగా కొన్ని గంటలు వ్యక్తిగతంగా, మరికొంత సమయం వారి కుటుంబ సభ్యులతోనూ కలిసినట్లు ఉండటంతో పాటు.. వారి నియోజకవర్గాల్లో సమస్యలు, పార్టీ పరిస్థితి, ప్రజల అభిప్రాయాలను లోతుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట.ఈ అసెంబ్లీ సెషన్ పూర్తయ్యేలోపు డిన్నర్ విత్ లోకేశ్ కార్యక్రమం వైరల్‌గా మారే ఛాన్స్ ఉంది. అలా అని లోకేశ్ ప్రత్యేకత ఈ ఒక్క కార్యక్రమానికే పరిమితం కాదని..మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి "ఎక్స్" వేదికగా తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపైనా వెంటనే స్పందిస్తున్నారని గుర్తు చేస్తున్నారు.ఎక్స్‌లో తన దృష్టికి వచ్చిన సమస్యను..తన ఆఫీస్ టీమ్‌కు అసైన్ చేస్తున్నారు.. వారు ఫాలో అప్ చేసి, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని, సమస్యను సాల్వ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు డిన్నర్ మీట్‌తో నేరుగా సమావేశం అయి..గ్రూప్‌వార్..కమ్యూనికేషన్ గ్యాప్‌కు చెక్ పెట్టి..అక్కడక్కడ ఏమైనా అసంతృప్తులు, అలకలు ఉన్నా అంతా సెట్‌రైట్ చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు

# టీ20 వరల్డ్ కప్: న్యూజిలాండ్ కూడా సూపర్-8లోకి వచ్చేసింది!

కెనడాపై 8 వికెట్ల తేడాతో గెలిచి సూపర్–8లోకి ప్రవేశించిన న్యూజిలాండ్

కెనడా బ్యాటర్ యువరాజ్ సమ్రా అద్భుత శతకం

గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర మెరుపు ఇన్నింగ్స్‌లతో కివీస్ సునాయాస విజయం

174 పరుగుల లక్ష్యాన్ని కేవలం 15.1 ఓవర్లలోనే ఛేదించిన న్యూజిలాండ్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ అద్భుత ప్రదర్శనతో సూపర్–8 దశలోకి ప్రవేశించింది. మంగళవారం కెనడాతో జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి తమ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర ఆకాశమే హద్దుగా చెలరేగడంతో కివీస్ సునాయాసంగా గెలుపొందింది.చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన కెనడా తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్ యువరాజ్ సమ్రా (65 బంతుల్లో 110) అద్భుత సెంచరీతో జట్టుకు భారీ స్కోరు అందించాడు. అతనికి కెప్టెన్ దిల్‌ప్రీత్ బాజ్వా (36) నుంచి మంచి సహకారం లభించడంతో కెనడా నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది.అనంతరం 174 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్‌కు ఆరంభంలోనే షాక్ తగిలింది. 30 పరుగులకే టిమ్ సీఫెర్ట్ (6), ఫిన్ అలెన్ (21) వికెట్లను కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ దశలో క్రీజులోకి వచ్చిన గ్లెన్ ఫిలిప్స్ (36 బంతుల్లో 76 నాటౌట్), రచిన్ రవీంద్ర (39 బంతుల్లో 59 నాటౌట్) కెనడా బౌలర్లపై విరుచుకుపడ్డారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 146 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పి జట్టును విజయతీరాలకు చేర్చారు. దీంతో న్యూజిలాండ్ కేవలం 15.1 ఓవర్లలోనే 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఈ విజయంతో కివీస్ జట్టు గ్రూప్–డి నుంచి సూపర్–8కు అర్హత సాధించింది.

ఈ గ్రూప్ నుంచి ఇప్పటికే దక్షిణాఫ్రికా సూపర్–8 చేరడం తెలిసిందే. ఆఫ్ఘనిస్థాన్, యూఏఈ, కెనడా ఎలిమినేట్ అయ్యాయి. టోర్నీలో ఇప్పటివరకు ఆతిథ్య జట్లు టీమిండియా, శ్రీలంకతో పాటు వెస్టిండీస్, ఇంగ్లండ్ కూడా సూపర్–8 బెర్తులు ఖాయం చేసుకున్నాయి. గ్రూప్–ఏలో పాకిస్థాన్.. గ్రూప్–బిలో ఆస్ట్రేలియా... ఈ రెండు జట్ల సూపర్–8 అవకాశాలు ఇతర జట్ల ప్రదర్శనపై ఆధారపడి ఉన్నాయి.

# అభిషేక్ శర్మ.. అభిమన్యుడు కాదు అర్జునుడు అతడు..



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమ్‌ఇండియా టీ20 స్పెషలిస్ట్ బ్యాటర్ అభిషేక్ శర్మ పేరు చెబితే సునామీ ఇన్నింగ్స్‌లే గుర్తుకువస్తాయి. ప్రత్యర్థి బౌలర్లను అతడు హడలెత్తించే ఊచకోతే జ్ఞప్తికి వస్తుంది. కానీ.. అభిషేక్ శర్మ గత కొన్ని ఇన్నింగ్స్‌లుగా తడబడుతున్నాడు. పొట్టి ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా ఇప్పటివరకు మూడు మ్యాచ్‌లు ఆడింది. ఉదర సంబంధ సమస్యతో బాధపడిన అభిషేక్.. దిల్లీ వేదికగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో పాల్గొనలేదు. అమెరికాతో, పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచుల్లో డకౌట్ అయ్యాడు. అభిషేక్ ఇప్పటివరకు ఈ ప్రపంచకప్‌లో తన పరుగుల ఖాతా తెరవలేదు.

**రిథమ్‌లోనే ఉన్నాడు..కానీ!**

పొట్టి ప్రపంచకప్‌నకు ముందు స్వదేశంలో.. భారత్, న్యూజిలాండ్ మధ్య అయిదు టీ20ల సిరీస్ జరిగిన విషయం తెలిసిందే. దీన్ని 4–1 తేడాతో టీమ్‌ఇండియా సొంతం చేసుకుంది. మొదటి టీ20లో అభిషేక్ కేవలం 35 బంతుల్లోనే 84 పరుగులు సాధించాడు. రెండో మ్యాచ్‌లో మాత్రం గోల్డెన్ డకౌట్ అయ్యాడు. మూడో టీ20లో మళ్లీ రిథమ్ అందుకున్న అభిషేక్ 20 బంతుల్లోనే 68 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో కేవలం 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. కానీ నాలుగో టీ20లో మళ్లీ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. అయిదో మ్యాచ్‌లో దూకుడుగా ఆడి 16 బంతుల్లో 30 పరుగులు చేశాడు.

**చివరి ఏడు ఇన్నింగ్స్‌ల్లో..**

ఇలా అతడు తన చివరి ఏడు ఇన్నింగ్స్‌ల్లో నాలుగు సార్లు డకౌట్లయ్యాడు. అలాగే అందులో రెండు హాఫ్ సెంచరీలున్నాయి. ఇది కాస్త ఆందోళన కలిగించే అంశమే. కానీ అభిషేక్ శర్మకు ఒక్క ఇన్నింగ్స్ చాలు.. తిరిగి గాడిలో పడటానికి. ఇప్పటికే భారత్ సూపర్ 8కి చేరుకుంది. గ్రూప్ స్టేజీలో నామమాత్రమైన నాలుగో మ్యాచ్ నెదర్లాండ్స్‌తో అహ్మదాబాద్‌లోని నరేంద్రమోదీ స్టేడియం వేదికగా బుధవారం జరగనుంది. ఈ మ్యాచ్‌లో అభిషేక్ మంచి ఇన్నింగ్స్ ఆడి తిరిగి టచ్‌లోకి రావాల్సిన అవసరం ఉంది.

**బౌలర్లు.. డీ కోడ్ చేశారా?**

అభిషేక్ శర్మను బౌలర్లు డీ కోడ్ చేశారా.. అందుకే వరుసగా ఇలా బ్యాటింగ్‌లో విఫలమవుతున్నాడా.. అని అభిమానులు ఆందోళన చెందుతున్నారు. కానీ అభిషేక్‌ను ఇంకా బౌలర్లు డీ కోడ్ చేయలేదనే పలువురు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అతడు మొదటి బంతి నుంచే దూకుడుగా ఆడాలని చూడటం వల్లే కొన్నిసార్లు వికెట్ కోల్పోతున్నాడని వారు విశ్లేషిస్తున్నారు. అభిషేక్ ఒకటి రెండు బంతులు చూసి, తర్వాత నుంచి తన ధనాధన్ ఇన్నింగ్స్ ఆడాలని సూచిస్తున్నారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ సైతం అభిషేక్‌ను తొలి బంతికి సింగిల్ తీయమని సూచిస్తున్నాడు. తర్వాత వేగం పెంచమంటున్నాడు.

సూపర్ 8 ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇకపై అభిషేక్ శర్మ బ్యాట్‌తో రాణించడం టీమ్‌ఇండియాకు ఎంతో కీలకం. ఈ నేపథ్యంలో అతడు వచ్చీరాగానే నేరుగా టాప్‌గేర్‌లోకి వెళ్లకుండా.. క్రమంగా వేగం పెంచుతూ పరుగుల వరద పారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రస్తుత పొట్టి ప్రపంచకప్‌లో.. శ్రీలంక ఓపెనర్ నిశాంక, కెనడా ఓపెనర్ యువరాజ్ సమ్రా సెంచరీలు సాధించిన నేపథ్యంలో ఐసీసీ టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో నం.1 స్థానంలో కొనసాగుతున్న అభిషేక్ శర్మ సైతం సెంచరీ చేస్తే చూడాలని అభిమానులు ఉవ్విళ్లూరుతున్నారు. తాను బౌలర్ల పద్మవ్యూహంలో చిక్కుకునే అభిమన్యుడు కాదని.. దాన్ని ఛేదించే అర్జునుడు అని మరోసారి నిరూపించుకోవాలని వారు ఆకాంక్షిస్తున్నారు.

# టీ20 ప్రపంచకప్ సూపర్ 8... మిగిలిన రెండు బెర్తులు ఎవరికి?




**హైదరాబాద్ పెన్ పవర్:** మరో నాలుగు రోజుల్లో టీ20 ప్రపంచకప్ సూపర్ 8 దశ మొదలవ్వబోతోంది. ఇప్పటికే ఆరు టీమ్‌లు క్వాలిఫై అవ్వగా.. మరో రెండు స్థానాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఏ జట్టుకు ఎంతవరకు అవకాశం ఉందో చూద్దాం.

గ్రూప్ Aలో ఇలా

ఆడిన మూడు మ్యాచులూ గెలిచిన భారత్ ఇప్పటికే సూపర్ 8కి క్వాలిఫై అయింది.

బుధవారం నమీబియాతో జరిగే మ్యాచ్‌లో విజయం సాధిస్తే పాకిస్థాన్ తర్వాత దశకు వెళ్తుంది.

బుధవారం జరిగే మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై నమీబియా విజయం సాధిస్తే యూఎస్ఏ సూపర్ 8కి వెళ్తుంది.

పాకిస్థాన్‌పై గెలిచాక... భారత్‌పై 140o పరుగులు లేదా 17 ఓవర్లు మిగిలి ఉండగా నమీబియా గెలిస్తే నెదర్లాండ్స్ నెక్ట్స్ ఫేజ్‌కి వెళ్తుంది.

నమీబియా ఇప్పటికే టోర్నీ నుంచి ఎలిమినేట్ అయిపోయింది.

**గ్రూప్ B లెక్క ఇదీ**

గ్రూప్ దశలో మూడుకు మూడు మ్యాచ్‌లు గెలిచిన శ్రీలంక సూపర్ 8కి అర్హత సాధించింది.

ఐర్లాండ్ లేదా శ్రీలంకపై జరిగే మ్యాచుల్లో ఏదో ఒక్క దాంట్లో విజయం సాధించినా జింబాబ్వే తర్వాత దశకు వెళ్తుంది.

ఆస్ట్రేలియా సూపర్ 8కి వెళ్లాలంటే... ఐర్లాండ్, శ్రీలంకతో జరిగే మ్యాచుల్లో జింబాబ్వే ఓడిపోవాలి. ఒమన్‌పై ఆసీస్ నెగ్గాలి. (నెట్ రన్‌రేట్ ఇక్కడ కీలకం)

ఐర్లాండ్, శ్రీలంక తమ తర్వాతి మ్యాచుల్లో జింబాబ్వేను ఓడిస్తే.. ఐర్లాండ్ నెక్ట్స్ ఫేజ్‌కి వెళ్తుంది. (నెట్ రన్‌రేట్ ఇక్కడ కీలకం)

ఒమన్ టోర్నీ నుంచి ఎలిమినేట్ అయిపోయింది.

మంగళవారం జరగాల్సిన ఐర్లాండ్, జింబాబ్వే మ్యాచ్ వర్షం కారణంగా రద్దయితే ఇరు జట్లకు చెరో పాయింట్ వచ్చి.. జింబాబ్వే సూపర్ 8కి వెళ్తుంది.

**తేలిన C, D లెక్కలు**

గ్రూప్ జలో మూడింట మూడు మ్యాచ్‌లు నెగ్గి వెస్టిండీస్, నాలుగులో మూడు నెగ్గిన ఇంగ్లాండ్ సూపర్ 8కి క్వాలిఫై అయ్యాయి. టోర్నీ నుంచి నేపాల్, ఇటలీ, స్కాట్లాండ్ ఎలిమినేట్ అయ్యాయి.

గ్రూప్ ఙలో మూడు మ్యాచ్‌లూ నెగ్గిన దక్షిణాఫ్రికా సూపర్ 8కి క్వాలిఫై అయింది. నాలుగు మ్యాచుల్లో 3 గెలిచిన న్యూజిలాండ్ తర్వాతి దశకు వెళ్లింది. అఫ్ఘానిస్థాన్, యూఏఈ, కెనడా టోర్నీ నుంచి ఎలిమినేట్ అయిపోయాయి.

# అందాలతో ఆకట్టుకుంటున్న ఆయేషా ఖాన్.. స్టైలిష్ ఫోజులతో!

బిగ్ బాస్ 17 ఫేమ్ ఆయేషా ఖాన్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ముఖ్యంగా తన లేటెస్ట్ ఫోటోషూట్‌లతో కుర్రకారు గుండెల్లో మంటలు పుట్టిస్తోంది. మీరు అడిగిన ఇన్‌స్టాగ్రామ్ లింక్‌లో ఆమె ఒక అద్భుతమైన గ్లామరస్ లుక్‌లో మెరిసిపోయారు. ప్రస్తుతం ఆమె తన కెరీర్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. వివరాలలోకి వెళితే ..

**బ్యూటీ ఆయేషా ఖాన్.. ఫోటోషూట్ విశేషాలు:**

ఆయేషా ఖాన్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న ఈ ఫోటోషూట్‌లో బ్లూ కలర్ శారీలో చాలా స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. ఈ అవుట్‌ఫిట్‌లో ఆమె తన గ్లామర్‌ను సరికొత్తగా ఆవిష్కరించారు. ముఖ్యంగా ఆమె ఇచ్చిన కూల్ ఫోజులు, కళ్ళలో ఉన్న ఇంటెన్సిటీ నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. బ్లూ ఎప్పటికీ ఫ్యాషన్ అనేలా ఆమె ఈ లుక్‌ను క్యారీ చేశారు. ఈ





ఫోటోలకు లక్షల్లో లైకులు మరియు వేలల్లో కామెంట్లు వస్తున్నాయి. ఫ్యాన్స్ ఆమెను గ్లామర్ క్వీన్ అని, బాలీవుడ్ క్వీన్ అని ఆకాశానికెత్తేస్తున్నారు.

**బిగ్ బాస్ నుంచి టాలీవుడ్ :**

ఆయేషా ఖాన్ కెరీర్ బిగ్ బాస్ 17తో ఒక్కసారిగా టర్న్ తీసుకుంది. ఆ షో ఇచ్చిన పాపులారిటీతో ఆమెకు టాలీవుడ్‌లో వరుస ఆఫర్లు క్యూ కట్టాయి. ఇప్పటికే శ్రీవిష్ణు నటించిన ఓం భీమ్ బుష్ లో ఒక ప్రత్యేక పాత్రలో మెరిసిన ఆమె, శర్వానంద్ మనమే సినిమాలో కూడా సందడి చేశారు. ఇక ఆమె దుల్కర్ సల్మాన్ లక్కీ భాస్కర్ సినిమాలో ఒక స్పెషల్ సాంగ్‌లో తన డాన్స్‌తో రచ్చ చేశారు. ఇప్పుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ -- బుచ్చిబాబు సనా కాంబినేషన్‌లో రాబోతున్న పెద్ది సినిమాలో కూడా ఆమెకు ఒక క్రేజీ ఆఫర్ వచ్చినట్లు తెలుస్తోంది.

కేవలం సినిమాల్లోనే కాకుండా, సోషల్ మీడియాలో కూడా ఆయేషా యాక్టివ్‌గా ఉంటూ తన ఫాలోవర్లను అలరిస్తోంది. ఇక కెరీర్ పరంగా కూడా చాలా పక్కాగా అడుగులు వేస్తోంది ఈ ముద్దుగుమ్మ రాబోయే రోజుల్లో తెలుగులో మరిన్ని పెద్ద సినిమాల్లో ఆమె కనిపించే అవకాశం ఉంది. గ్లామర్ మరియు నటన రెండూ ఉన్న ఈ బ్యూటీ, టాలీవుడ్‌లో లాంగ్ రన్ కొనసాగించడం ఖాయం అనిపిస్తోంది.



కావ్య థాపర్ టాలీవుడ్ & కోలీవుడ్ గ్లామర్ క్వీన్

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965